THE ANDHRA PATRIKA-MADRAS.

ఆంధ్రప్రాంత సమస్యలపై
ప్రజాప్రతినిధులసభ ప్రశ్నోత్తరాలు
—8 వ పేజీ

ఆంధ్రపత్రిక

3184005

చెరుకు ఫ్యాక్టరీల కంట్రోలు చట్ట
సవరణబిల్లుకు రాష్ట్రకౌన్సిల్ ఆమోదం
—6 వ పేజీ

Regd. No. M, 1118 సంపుటం 33 సంచిక 244 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO శనివారం 6-12-1952 వెల 1 అణా హాలీ 0-1-2.

పొట్టి శ్రీరాములుగారి దీక్షపట్ల ఆంధ్ర ప్రజ అపార సానుభూతి

మొన్న 8 వ తేదీనాడు తమ 58 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సందర్శించవచ్చిన ఉపరాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ గారిని రాష్ట్రపతి రాజేంద్రప్రసాదుగారు గట్టిగా కౌగిలించుకొని ఆదరించారు

రాష్ట్రవ్యాప్తంగా హర్తాలు, విద్యార్థుల సమ్మెలు

వెంటనే రాష్ట్ర నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికలు

మద్రాసు, డిసెంబరు 5 సత్వరాంధ్ర రాష్ట్ర సిద్ధికై ఇప్పటికి 46 రోజులనుంచి నిరాహారదీక్ష సాగిస్తున్న శ్రీ పొట్టి శ్రీరాములుగారిపట్ల సానుభూతి సూచకంగా ఆంధ్ర దేశమందంతటా విద్యార్థుల సమ్మెలు, హర్తాళు జరుగుతున్నవి నిర్వివాద ప్రాంతాలతో తక్షణం ఆంధ్రరాష్ట్ర మేర్పరచి శ్రీ శ్రీరాములుగారి ప్రాణాలను కాపాడవలసిందిగా ప్రభుత్వానికి లభ్యర్థనలు చేయబడుతున్నవి

నెల్లూరులో హర్తాళ్

నెల్లూరు, డిసెంబరు 4 నెల్లూరు జిల్లా గుడ్డల వర్తకసంఘంవారు ఈనెల 8 వ తేదీన శ్రీ పొట్టి శ్రీరాములుగారి పట్ల సానుభూతిగా పట్టణ మందంతటా హర్తాళ్ యేర్పాటు చేశారు అంగళ్ళన్నీ తూనీ వేయబడినవి పురమందిరంలో విన్న సాయంకాలం ప్రముఖ న్యాయవాది శ్రీ ముంగమూరు వెంకట సుబ్బారావుగారి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో సత్వరం ఆంధ్ర రాష్ట్ర మేర్పరచవలసిన అవసరాన్ని గురించి శ్రీయుతులు పైడా సుబ్బరామారావు, పరుచూరు సుబ్రహ్మణ్యం కంటె హారాయణదేశాయ్, కుసుందర రాజారావు, నన్నపాటి సుబ్రహ్మణ్యం, కండివరపు మానుమూరెడ్డి, పరటాల వెంకట పరయ్య, కేశాల లక్ష్మీకరసారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు రాయలసీమ ప్రజలనుకూడా కలుపుకు రావాలంటే ముదాసుతో కూడిన ఆంధ్రరాష్ట్ర మేర్పరచాలని పైవారిలో కొందరు తమ ప్రసంగాలలో సూచించారు ఆంధ్రరాష్ట్రంవిషయంలో ఆంధ్రులందరూ ఏకాభిప్రాయం కలిగివున్నారన్న విషయం స్పష్టం చెయ్యడానికై ఊరూరపభలు సమావేశాలు జరిపి ప్రభుత్వానికి తీర్మానాలు పంపించాలనీ త్వరలో జరుగనున్న అఖిలపక్ష సమావేశంవారు ఏకాభిప్రాయానికి వచ్చి శ్రీ పొట్టి శ్రీరాములుగారి ప్రాణాలను కాపాడాలనీ త్వరలో అంధ్రరాష్ట్ర మేర్పడ గలదని ప్రభుత్వంవారు శ్రీ రాములు గారికి హామీ ఇవ్వాలని కొన్ని తీర్మానాలు సభలో చేయబడినవి (స్వ వి)

రాజమండ్రిలో హర్తాళ్

రాజమండ్రి, డిసెంబరు 5 నేటికి 47 రోజులనుంచి సత్వరాంధ్రరాష్ట్ర సిద్ధికై నిరాహారదీక్ష సాగిస్తున్న శ్రీ

(2-వ పేజీ చూడుడు)

"పరిస్థితి ప్రమాదకరంగా వుంది"

మదరాసు, డిసెంబరు 5 సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణం నిమిత్తం 48 రోజులుగ ప్రాయోపవేశం దీక్షను వహించివున్న శ్రీ పొట్టి శ్రీరాములు గారిని ఇవ్వాళ ఉదయం 8-30 గంటలకు డాక్టర్లబోర్డు పరీక్ష చేసి ఆయన ఎవరితో మాటాడేస్థితిలోగాని, చూచే స్థితిలోగాని లేరని ప్రకటించారు

వారి తులతో రక్తపు పడుతూ వుండటం అల్పాచమానం ధారాళముగ కారిపోవటము, శరీరములో ద్రవం తగ్గిపోవటము ఈయన స్థితిమిక్కిలి ఆందోళన కరముగ పరిణమింపనున్నదని చేస్తున్నవని డాక్టర్లబోర్డు ప్రకటనలో వుంది

ఈరోజుస్థితి చాలా ప్రమాదకరముగ నేవున్నట్లు డాక్టరు భావిస్తున్నారు వాడి విమానానికి 86 పౌరకంటె ఎక్కువ ఆడటంలేదు వాడినీరసముగ, హీనముగవుంది రక్తపుపోటు ఎక్కువ అయింది అల్పాచమూనములో అల్పుమన్ పడుతున్నది జరిగిన 24 గంటల్లోనూ 4 ఔన్సుల అల్పాచము వంగ అయింది అడపాదడపాగతోజాకు 5 గంటలనే పు నిద్రపోతున్నారు అందోళన కరముగ పరిణమింపనున్నదని విశదముగవుంది"

మద్రాసుకు అయిదు లక్షల టన్నుల మైలో సప్లయి

—ఆహారమంత్రి కిద్వాయ్ ప్రకటన

మదరాసు, డిసెంబరు 4 యూనియన్ ఆహారమంత్రి రఫీ అహమ్మద్ కిద్వాయి మదరాసుకు 5 లక్షల టన్నుల మైలో అందగలదని తెలియజేశారు కొంతకాలము క్రిందట తౌమంనుండి బయటపడుటకు 5 లక్షల టన్నుల మైలోను సప్లయి చేయవలసిందని రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని కోరిన సంగతి పాఠకులకు తెలిసియేయుంది

రాష్ట్ర ఆహార పరిస్థితులను తెలుసుకొనుటకు వచ్చామని ఆహార మంత్రి అన్నారు

అయిదులక్షలే గాక అవసరమైతే ఇంకా ఎక్కువగకూడ మైలో సప్లయి చేయగలమనికూడ కిద్వాయి చెప్పారు

ధరలను అదుపులో వుంచుటకొరకు ధర డిపోలను వుంచాలని అవసరమైతే ఎంత కొలము అవసరమో అంతకొలము అవి వుంటాయని ఆయన అన్నారు

ఈ సంవత్సరం మైలోను దిగుమతి చేయదలచలేదని అది కూడ మదరాసు అవసరములను చూచుకొనిగాని తుదినిర్ణయానికి రాజాలమని అన్నారు

ఆహార మంత్రుల సమావేశానంతరము వచ్చే సంవత్సరానికి ఆహారధాన్యముల కేటాయింపు జరుగుతుందని కిద్వాయిగారు అన్నారు

కిద్వాయిగారు ఇవ్వాళ పాయంత్రము ఆసెంబ్లీకివచ్చి కార్యక్రమమును కొంతసేపు పరిశీలించారు ముఖ్య మంత్రితోకూడ చర్చజరిపారు ఆహారమంత్రి శ్రీకి సుబ్రహ్మణ్యంగారు కిద్వాయిని కలుసుకున్నారు

అంతకుముందు ఆహారమంత్రి గవర్నరు శ్రీ ప్రకాశను కూడా

కృష్ణ ఆనకట్ట శాశ్వత మరమ్మత్తు పని

ఏప్రిల్ నాటికి పూర్తి కాగలదని ఇంజనీర్ల భావం

విజయవాడ, డిసెంబరు 5 కృష్ణ ఆనకట్ట గండ్ల శాశ్వత మరమ్మతు పని నేడు ప్రారంభమైంది ఆనకట్టపు పెన్టెంబరులో పడ్డ గండిదగ్గర ఏర్పాటు చేసిన రింగుబండుచుట్టూరామట్టితో కాఫర్ డాం కట్టడం పూర్తి అయిపోయింది ఈ డాం పొడవు 550 అడుగులు. వెడల్పు 15 అ ఎత్తు ఆనకట్ట మట్టంపైనా 8 అ ఈ నిర్మాణం అనుకొన్న కాలంకంటే 10 రోజులు ముందే పూర్తి అయింది ఇరిగేషన్ బండ్ సర్వీసు తర్వాత శాశ్వత మరమ్మతు తనిఖీ స్థాయి ఇందుకుఅవసరమైన యంత్రపరికరాలు వచ్చాయి వచ్చే ఏప్రిల్ నాటికి పని పూర్తి కాగలదని ఇంజనీర్లు భావిస్తున్నారు

ఇవ్వాళ కృష్ణలో ఆనకట్ట గుట్టవానికి ఎగువను 1 2 అడుగుల నీరు వుంది

పాకిస్థాన్ రూపాయి విలువ హార్సు?

రాయబారులతో ప్రధాని సంప్రదింపుల సూచన

లండన్, డిసెంబరు 5 "పాకిస్థాన్ ప్రధానీ, కామన్వెల్త్ ఆర్థిక సమావేశంలో పాల్ ప్రతినిధివర్గ నాయకుడూ అయిన ఖ్వాజానజీముద్దీన్ పశ్చిమ యూరప్, బాల్కన్ దేశాలలోని పాకిస్థాన్ రాయబారులకు తక్షణం వచ్చి తనను కలుసుకోవలసిందని ఉత్తరువుచేసినట్లు అభిజ్ఞవర్గాలు వెల్లడించారు కామన్వెల్తు ఆర్థిక సమావేశానికి పన్నిపాతంగా ఉన్న వర్గాలు ఈ రాయబార్ల మంతనాలలో పాకిస్థాన్ రూపాయి విలువ తగ్గించే విషయం చర్చించబడుతుందని అంటున్నారు 1949 లో స్టర్లింగ్ ప్రాంత దేశాలన్నీ తమ ద్రవ్యాల విలువను తగ్గించగా, పాకిస్థాన్ ఒక్కటి నిరాకరించింది.

కమ్యూనిస్టు ప్రాబల్యం గల ప్రాంతాలనుంచి ప్రజల తరలింపు

పెనాంగ్ (మలయా), డిసెం 4 దేశాలో కమ్యూనిస్టు ప్రాబల్యం గల ప్రాంతాలలోని ప్రజలను వేరొక చోటికి తరలిస్తున్నారు ఇలా తరలింపబడేవారు 6 వేల కుటుంబాలకు చెందిన 15 వేలమంది ప్రజలున్నారు కమ్యూనిస్టులకోట్యము, లెడెదావుండాలి 48 పట్టణాలలోనూ, పల్లెలలోనూ వీరికి వసతి ఏర్పాటుచేస్తారని కెడా ప్రభుత్వం ప్రకటించింది. ఈ తరలింపు ఖర్చులనిమిత్తము ప్రతి కుటుంబానికి 100 డాలర్లూ, 6 నెలవరకూ ప్రతి మనిషికి వేతనం కింద ఇస్తారట

గ్రామాలపై సామూహిక యుద్ధదండన

లండన్, డిసెంబరు 4 మలయాలో కమ్యూనిస్టులకు అత్రియమిస్తున్నట్లు అనుమానమున్న గ్రామాలపై సామూహిక యుద్ధదండనవిధించే విషయమై బ్రిటిష్ ప్రభుత్వం ఎట్టి ఉత్తరువులూ ఇవ్వలేదని వలవల కార్యదర్శి అలిస్టర్ లిటిల్టన్ నిన్న కామన్స్‌లో చెప్పారు లేబర్ పార్టీకి చెందిన కాన్సిల్ రాబిన్‌సన్ ఇల్లా ప్రశ్నించారు. ఈ విధమైన శిక్షవల్ల చెకూరే సైనిక ప్రపంచమందంతటా మనకు కలిగే అప్రతిష్ఠముందు ఎందుకు కొరగాదని మీరు అంగీకరిస్తారా? దానికి జవాబుగా మలయా హైకమీషనర్ జనరల్ టెండర్ కొన్ని అధికారాలిచ్చారనీ, బాటి నిలతీరు పక్రమంగానే చెలాయిస్తాడన్న నమ్మకం తమకుకలదని ఇదివరకే చెప్పివున్నారనీ లిటిల్టన్ అన్నారు

జనరల్ టెంప్లర్ పెడిక్కడ పత్రికలవారితో ప్రసంగిస్తూ, మలయాలో ఎట్టకేలకు కొత్తబలయుద్ధం అదుపులో కిలాకడం ప్రారంభిస్తేందన్నారు అయితే, ప్రస్తుతి అవసర పరిస్థితి తొలగిపోతున్నదని అప్పుడే అనుకోరాదన్నారు

పారిశ్రామిక పెట్టుబడి సంస్థ సవరణ బిల్లుకు ప్రజాసభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 5 ప్రజాసభ నేడు పారిశ్రామిక పెట్టుబడి సంస్థ సవరణ బిల్లును మోదించింది.

పారిశ్రామిక పెట్టుబడి సంస్థకు అంతర్జాతీయ ద్రవ్యనిధి అప్పు

మొదటి వాయిదాకింద 80 లక్షల డాలర్లు

న్యూఢిల్లీ, డిసెంబరు 4 అంతర్జాతీయ ద్రవ్యనిధివారు ఇండియన్ ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ప్రస్తుతం ఇస్తున్న 80 లక్షల డాలర్ల అప్పుతో, మొదటివాయిదా అప్పు మాత్రమే నని ఆర్థికశాఖవారు నేడు పార్లమెంటుకు స్పష్టంగా తెలియజేశారు.

దేశంలో పైశ్రేణుల పరిశ్రమలను పెంపొందించడానికి ఈ నిధి వారు ఎంత అప్పయిస్తే, అంత అప్పును భారత ప్రభుత్వం స్వీకరించదలచుకొన్నదని గూడా ఆర్థికశాఖ తరపున డిప్యూటీ ఆర్థికమంత్రి శ్రీ మహావీరు పార్లమెంటుకు తెలియజెప్పారు ఇవ్వాళ్ల ఇందుకుగాను 8 మిలియన్ల డాలర్లు తీసుకుంటున్నాం, రేపు వీలయితే 80 మిలియన్ల డాలర్లు తీసుకుంటాం అని ఆయన అన్నారు

ప్రస్తుతం అప్పుగా తీసుకున్నది చాలదు గనుక, ఇంకా రొక్కపు అప్పులు ప్రపంచబ్యాంకు వారిదగ్గర తీసుకోడానికి కార్పొరేషన్‌వారు ప్రయత్నం చేస్తున్నట్లుతెలియజేశారు కార్పొరేషనుకు సంబంధించిన బిల్లును గూర్చి అంశం అంశం చర్చలో ప్రతిపక్షంవారు ఒక సవరణను తెచ్చి, దాని ఓటుకు పెట్టవలసిందిగా సవాలు చేసి, అది వీగిపోగా ఓడిపోయారు ప్రతిపక్షం వారిసవరణ ఏమిటంటే, ఈ కార్పొరేషన్ ఎవరికిగాని కోటి రూపాయలకన్నా ఎక్కువ అప్పు ఇచ్చేందుకు వీలులేదని బిల్లులో వున్న అంశాన్ని సవరించాలని, ఈ సవరణకు అనుకూలంగా 42 ఓట్లు మాత్రం వచ్చాయి 152 మంది దీన్ని వ్యతిరేకించారు

కాంగ్రెసు సభ్యుల్లో ఒకరు, పబ్లిక్ అకౌంట్సు కమిటీ అధ్యక్షులు శ్రీ బి దాస్‌కు గూడా ఈ అంశం నచ్చలేదు ఇంత మొత్తాన్ని అప్పుక్రింద ఇస్తామని అవసరం పెట్టుబడిదార్లకు ధర్మం చేస్తామని హామీ ఇవ్వడమేనని ఆయన అన్నారు

ఇవ్వాళ్ల ప్రజాసభవారు ఈబిల్లులో 32 అంశాలను అంగీకరించారు అనంతరం సభ వాయిదాపడింది యితః పూర్వం జరిగిన చర్చలో శ్రీ కె బాసు డా॥ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ప్రభృతులు మాట్లాడారు ఈ విషయంగా ప్రభుత్వం అంతులేని అప్పులను యిస్తామన్న హామీని తనమీద వుంచుకో దలచుకొన్నదా అని వీరు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు కాని ప్రభుత్వం వీరు అనుకున్న ఎట్టి హామీని ఇవ్వడంలేదు అనిడిప్యూటీఆర్థికమంత్రిఅవిషయాన్ని స్పష్టంచేస్తూ కార్పొరేషన్ ఈ అప్పులను తగిన తనఖాలు వుంచుకొనే ఇస్తుంది పైగా అప్పునుగూర్చి ఆర్థికశాఖ పరిశీలన, రిజర్వు బ్యాంకు పరిశీలన, పార్లమెంటువారి అదుపు అన్నీ వుంటాయి అని అన్నారు

ఒకసభ్యుడు మాటవరుసకు మాత్రం అంతే

మా నేను అట్లా అనుకోవడంలేదు ఆర్థికమంత్రి తనఇష్టం వచ్చినట్లు డబ్బును వెదజల్లుతారని నేను భావించడంలేదు

జీతాలతగ్గింపు

స్పీకరు, చైర్మన్ సంసిద్ధత

మదరాసు, డిసెంబరు 5 లెజిస్లేటివు కౌన్సిల్ చైర్మన్, అసెంబ్లీ స్పీకరు వచ్చినకొంగ తమజీతాలనుండి 10 % తగ్గించుకొనుటకు అంగీకరించారు ఈ కోత 1953 జనవరి 1 నే దీనిని ఇచ్చే జీతమునుండి అమల్లోకి వస్తుంది.

రక్షణవ్యయం తగ్గింపుకు బ్రిటిష్ ప్రభుత్వ పూనిక

కామన్స్‌లో ప్రధాని చర్చిల్ ప్రకటన

లండన్, డిసెంబరు 4: బ్రిటన్ రక్షణవ్యయాన్ని కొంత తగ్గించ తలపెట్టిందని ప్రధాని విన్‌స్టన్ చర్చిల్ నేడు ప్రకటించారు ఇంగువల్ల అయుధాల కోసం ఇచ్చిన ఆర్డర్లను కొన్నిటిని రద్దు చేయడమో, మార్చడమో జరుగుతుందని కూడా ఆయన కామన్స్‌లో చెప్పారు ఈ తగ్గింపువల్ల స్వదేశ రక్షణకు, ఇతర దేశాలలో బాధ్యతల నిర్వహణకు ఏమీ భంగం కలగదు కొత్త కొత్త రకాలఆయుధాలు వచ్చి వున్నవాటిని మించి పోతున్నప్పుడు పాతరకాల ఉత్పత్తి తగ్గించడం ఒకానొక్కప్పుడు మంచిది పూర్వపు పోషిస్తు ప్రభుత్వం కయూరుచేసిన త్రివర్ష పునరాయుధ కార్యక్రమం అనులు జరిపామంటూ ఈయేడాది 1650 మిలియన్ల స్టెర్లింగు రక్షణకు వినియోగించాల్సి వచ్చేది (తత్ పోడాది రక్షణకు కేటాయించింది 1463 మిలియన్ల స్టెర్లింగు) 1953 లో అది 1800 మిలియన్లకు మించేది అందుకనే ప్రభుత్వం కొంతతగ్గింపుకు పూనుకొన్నది అని చర్చిల్ వివరించారు.

యు. డి. యఫ్‌నుండి ప్రకాశం ప్రభృతుల నిష్క్రమణ

అసెంబ్లీప్రతిపక్షనాయకుడుగ కమ్యూనిస్టు సభ్యుని ఎన్నిక

శుక్రవారం సమావేశంపై ప్రజాపార్టీ నాయకుల ప్రకటన

మద్రాసు, డిసెంబరు 5 యు డి ఎఫ్ సర్వసభ్య సమావేశంనుంచి ఇవాళ ప్రకాశంగారి నాయకత్వాన ప్రజాపార్టీ సభ్యులు బయటికి వచ్చేశారు

ఉదయం 8 గంటలకు యు డి ఎఫ్ కార్యాలయంలో సర్వసభ్యసమావేశం జరిగింది 142మందికి 87 మందిసభ్యులు హాజరయ్యారు. ప్రకాశంగారు లేచి ఇవాళ తమ నిర్ణయాన్ని తెలియచేస్తామన్నామనీ, ఇక తాము ఎంతమాత్రమూ యు డి ఎఫ్ లో అంతర్భాగంగా ఉండలేమనీ చెబుతూ తమ పార్టీవారితో బయటికి వచ్చేశారట విశ్వనాథంగారు బయటికి వచ్చేముందు మాట్లాడుతూ తమ పార్టీ అభిప్రాయాన్ని ఇతరులు మన్నించలేనందున మిత్రులుగా యు డి ఎఫ్‌ను వదలిపోతున్నామని, చెప్పారట

తర్వాత మిగతావారు పథచేసి తీర్మానాలుచేశారు దాన్నిగూర్చి త్రీంకింది అధికారిక ప్రకటనను యు డి ఎఫ్ కార్యాలయంవారు విడుదల చేశారు

యు డి ఎఫ్ కార్యాలయ ప్రకటన

యు డి ఎఫ్ కార్యాలయంవారు అధికారికంగా ఈ ప్రకటన చేశారు "యు డి ఎఫ్ కాంగ్రెస్ ఫ్రంటు నుంచి ప్రకాశంగారి నాయకత్వాన ప్రజాపార్టీలోని కొందరు యు డి ఎఫ్‌నుంచి పోవడానికి నిర్ణయించినందుకు ఇవాళ సమావేశమైన యు డి ఎఫ్ సర్వసభ్య సమావేశంవారు తమ విచారాన్ని వెల్లడిస్తున్నారు. 27-7-53 తేదీన జరిగిన యు డి ఎఫ్ సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవంగా చేసిన తీర్మానానుసారంగా ఎన్ బి అధికారిగారు పొరపంపూన్ని స్థాపించడం జరిగిందని మిగతావర్గాలవారు అం

(2 వ పేజీ చూడుడు)

మోటారుబళ్లమీద పన్ను

శాసనసభ్యులకు బస్సు యజమానుల విజ్ఞప్తి

మదరాసు, డిసెంబరు 5 మోటారుబండ్లలో తీసుకొనిపోబడే ప్రయాణీకులు, సరుకులమీద విధించేపన్నును భరించుటకష్టమని పట్టాభి రామయ్య, చిట్టూరి వరసింహ్యం, బి సత్యనారాయణ (తూర్పుగోదావరి) రామదాసు, జి సత్యనారాయణ, ఆర్ అప్పారావు (విశాఖజిల్లా) పిసుబ్బారావు (పశ్చిమగోదావరి) కృష్ణా, గుంటూరు, రాయలసీమ జిల్లాలలోని బస్సుయజమానులువారి ప్రతినిధులు ఇక్కడికివచ్చి శాసనసభ్యులను కలుసుకొని విన్నవించారు

మోటారుబండ్లు (ప్రయాణీకుల సరుకులమీద పన్నువిధించు) బిల్లు ఇవ్వాళ అసెంబ్లీలో ప్రవేశపెట్టబడింది

"ఎగుమతి పన్నులను తగ్గించడం జరగదు"

వాణిజ్యమంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 4 వర్తకులు కోరుతున్నారు గదాఅని, వారి వత్తిడికి లొంగి ఎగుమతిపన్నులను తగ్గించడం తన వని శాదని వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి నేడు ఎగుమతుల సలహాసంఘం ముందు మాట్లాడుతూ ప్రభుత్వం వైఖరిని స్పష్టం చేశారు

వర్తకులలో ఒకవర్గంవారు, ముఖ్యంగా బొంబాయి బట్టల ఎగుమతి వర్తకులు ఎగుమతి పన్నులను తగ్గించవలసిందని పెద్ద గందరగోళం సమయం, వే సమయం లేకుండా చేస్తూ వుండటం, ప్రభుత్వం ఈ గందరగోళానికి పన్నులు తగ్గిస్తుందని భ్రమింపజేయడం, ఇట్టి పద్ధతులను ఆయన ఈ సందర్భంలో పూర్తిగా నిరసించారు

ఈ వర్తకు లకునీతినియమం వున్నట్లుగాని, దేశం అంటే భక్తి వున్నట్లుగాని కన్పించదు ఈ మాటలు నేను అనకల్గడానికి తగినంత పాత్యం వాదగ్రస్థలుంది ఈ పన్నులు తగ్గించడం మూలంగా కాకు, అవతలి విదేశస్థులు కూడ పడాలని వీరి ఆలోచన అంతేగాని దేశం ఏమైపోతుంది అన్న ఆలోచన వీరికి లేశమాత్రం గూడా వున్నట్లు కన్పించదు అని ఆయన అన్నారు

దేశం బట్టల ఎగుమతి వ్యాపారం దెబ్బతినిపోవడానికన్నా ఓప్పుకుంటానుగాని, ఇటి వర్తకులు లాభాలు చేసుకొని, భోషాణాలు నింపుకోవడం ఎప్పుడూ సహించవని గూడా శ్రీ కృష్ణమాచారి అన్నారు వీరు ఈ వ్యాపారంలో లాభం లేదనుకుంటారు కూడా అవసరమంటాడి అప్పుడు మిల్లుల వారే స్వయంగా ఈ వ్యాపారం చేసుకుంటారు అంతేగాని, గందరగోళాలతోను, ఒత్తిళ్లతోను కాదు ఏదో బాధిందగలమని బొంబాయి వర్తకులు అనుకుంటున్న పక్షంలో మాయలోపడి పోతుజన్నరసే చెప్పాలి దేశానికి నిష్పక్షం తెచ్చి పెట్టే ఎట్టి పనినిగాని ప్రభుత్వం చెయ్యదని ఆయన బల్లగుద్ది చెప్పేశారు

ప్రభుత్వం ఈ ఎగుమతి పన్నులను ప్రభుత్వం అర్జన పద్ధతులలో ఒకటిగా చూడటం లేదని అంతా గుర్తుపెట్టుకోవాలి ఈ విషయాన్ని ఆర్థిక మంత్రి ఆకేషాల్లు స్పష్టం చేసివున్నారు ఇది అంతా శాస్త్రీయ వ్యవహారం సమస్యాన్ని బట్టి తిప్పుతూవుంటుంది? హెచ్చుతూవుంటుంది ఈ పన్నులను గూర్చి ప్రభుత్వం ఎప్పుడూ పరిశీలన జరుపుతూ వుంటుంది ఆ పరిశీలనలో ఈ పన్నులను తగ్గించడం మంచిదని తోస్తే తగ్గిస్తుంది హెచ్చించవలసి వుంటే హెచ్చిస్తుంది ఇందులో కి ధ్రాంతం, అధ్రాంతం ఏమీ లేవు. గారవం ఆగౌరవం బాటిప్రసక్తేకాదు ఉన్న విషయం అల్లా ఏమిటంటే, దేశక్షేమానికి భంగకారి అయిన పద్ధతిని అనుసరించి వలసిందిగా ఎవరు ఒత్తిడి చేసినా, రిలవంచడం అంటూవుండరు వర్తకులు కానీయండి, రాష్ట్రప్రభుత్వాలు కానీయండి అన్నారు.

అదికాక ఆర్థికమంత్రి దేశానికి వచ్చిన వంటనే దేశం ఎగుమతి వ్యాపారాన్నంతా పరిశీలించడానికి ప్రయత్నాలు జరుగుతాయని గూడా శ్రీ కృష్ణమాచారి ఈ సందర్భంలో వెల్లడి చేశారు

సింహళంలో తుపాను బీభత్సం

కొలంబో డిసెంబరు 4 ఉత్తర సింహళంలో గతవారం ఉప్పెనవల్ల, తుపానువల్ల 88 మ్గురు మరణించారని నేడు యిక్కడికి వార్తలు వచ్చాయి. పైర్లకు, ఆస్తికి విశేషంగా నష్టం కలిగింది ఆశ్చర్యకల్పం కలిగించే బాంబర్లవల్ల ధ్వంసమైన ప్రాంతాలు కనిపిస్తున్నవి వేలాది ప్రజలు నిలవనీడలేని వారైనారు.

జాపూరు కౌలుదార్ల ...ణ బిల్లు

...చర్చ ప్రారంభం

...డిసెంబరు 5 మద్రాసు ...శాసనసభ ఛేర్మన్ డా॥ చెరి... తమను సమావేశపైంది ... అంతరాయం మంత్రి శ్రీ ...మినాయుడుగారు ఇండి... సేను చట్ట సవరణబిల్లు ...పెంపు బడిన రీతి సభ... ప్రతిపాదించారు ...లలో యితివరకు చేరి... రు ...ష్ట్రంలో ...లలో రిజిస్టరు అయిన ...రిగి ఎట్టి రుసుము లేక ...లో రిజిస్టరు చేయ... అవకాశ మొసగుచు ...గారు చెప్పారు ఈ ...ర ఎట్టి చర్చ లేకుండా

...రు కౌలుదార్ల ...ణ బిల్లు

...త్రి శ్రీ మాణిక్య వేలు ...మదరాసు అసెంబ్లీ ...తిని తంజావూరు కౌలు ...ల్లును సభవారి ఆలోచ ...చారు తంజావూరులో ...భూస్వాములు రైతుల ...ము అన్యోన్యంగా మం... ...యితే యిటువల యీ ...పెడసి సరియైన మార్గం ...త్తి కూడా జరుగని పరి... ...డ్డాయని అన్నారు ...రైతులకు మధ్య వి భే... ...రించి ఉభయులహక్కు... ...కు యీ బిల్లు తలపెట్టు... ...త్రిగారు చెప్పారు ...గోవిందమీనన్ గారు ...మాట్లాడుతూ యి ల్లా ...ఆందోళన చేసే వారు ...వాద రైతులను ఎదిరింప ...క్కడంతో మనంతృప్తి ...గా రైతులకు యిబ్బం ...పోయేటయితే అందూర ...యీపరిస్థితులు కలుగ ...పడని విషయము ...యున్నది. రైతులకు ...భూములమీద పర్వ ...స్కులు కలుగచేయడం ...యగానంచుకొని భూమి ...సంబంధించిన శాసనము ...అట్టిది సాధించే వరకు ...గాయిదాలను పరిష్క ...లను రక్షించటానికి యీ ...సవరణే అయియున్నది ...విషయంలో భూస్వాము ...ర్లయించిన వాటాలు ...దని అభిప్రాయ పడు ...న్నారు ...బాలసుబ్రహ్మణ్యం ...లపరుస్తూ తంజావూరు ...కౌలు బిల్లులో కోర్టులకు ...టానికి అవకాశం వుం ...డు రైతులు పండించే ...లో భూస్వాములకు ...వరకు ఉంటే ఆహారం ...భాగం ఇవ్వడం అవసర ...ఈబిల్లు భూస్వాముల ...గాడా కాపాడాలని ...

...ష్ణమూర్తిగారు యీ బి ...ంపబడియున్న తీరాయి ...ర్తు రైతుల గ్రామానికి ...ముండాలని గ్రామమేజ ...పని ఒప్పచెప్పవచ్చునని ...

...ండంపిళ్లై గారు కౌలు ...గాసనం పేరతో ప్రభు ...వులకు ఆస్తిమీద గల ...కోలగించటానికి ప్రయ ...అన్నారు.

...రావు ప్రకాశంపంతులు ...ప్పారు తంజావూరులో ...తొలగించిన రైతుల ...రక్షించుటకు ప్రభుత్వం ...రీచేయటానికి న్యాయం ...తూదినం ఉదయం యిది ...కుగానుండిన యం డి ...ండి పభ్యత్వం విరమించు ...వచ్చాను నేను ఇటీవల ...ని కోరిరమాద తంజా ...తిరుతిరపూండికి వెళ్ళి ...డ జరిగినసమావేశములో ...మం చూడడానికి వాకు ...గింది వేలకొలది యెక

బ్రిటిష్ మంత్రివర్గం కామన్వెల్తు ప్రతినిధుల సమష్టి సమావేశం

లండన్, డిసెంబరు 4 బ్రిటిషు మంత్రివర్గమూ, కామన్వెల్తు దేశాల ప్రతినిధులూ నేడు ప్రాచ్య, పాశ్చాత్య సరోత్తు యుద్ధ పరిస్థితిని పరిశీలించారు. కొరియా సంఘర్షణ, మధ్య ప్రాచ్య అశాంతి, అట్లాంటిక్ దేశాల సమష్టి భద్రత గురించి కూడా వారు చర్చలు జరిపారు. ఈసమష్టి సమావేశానికి బ్రిటిషు ప్రధాని చర్చిల్ అధ్యక్షత వహించారు.

బ్రిటన్ రాణి ఎలిజబెత్ కు వచ్చే జూన్‌లో పట్టాభిషేకం జరిగి వస్తుండ అమెరికా వుండవలసిన హోదా, బిరుదాలను గురించి కూడా వీరు చర్చించినట్లు తెలిసింది.

బ్రిటన్ కోశాధికారి మంత్రి రిచర్డ్ చాట్లర్ పత్రికలవారితో మాట్లాడుతూ తాము ఇప్పుడు చాలాకష్టమైనప్రయోజనకరమైన పని మధ్యస్థం లో వున్నారన్నారు. ఈడెన్ అధ్యక్షత తమ సమావేశమవుతూ ఉన్నారనీ, కొన్ని విషయాల పరిశీలనను ఆర్థిక మంత్రులకూ ఇతరులకూ వదిలారనీ ఆయనన్నారు.

జమ్మూలో ప్రజాసమూహాలపై భాష్పవాయు ప్రయోగం

జమ్మూ, డిసెంబరు 4 జమ్మూలో ఉద్దంపూర్ వద్ద జనంమీద పోలీసులు కాల్పులు సాగించిన కారణంగా ముగ్గురు చనిపోయినట్లు వచ్చినవార్తలనుబట్టి జమ్మూనగరం లో అంతా హర్తాళ్ జరిపారు. ప్రజాపక్షపు కార్యకర్తలు ఉద్దంపూరులో పోలీసు దౌర్జన్యాలనుగూర్చి కరపత్రాలు అచ్చువేసి పంచిపెట్టారు. అయితే ఉద్దంపూర్ లోమాత్రం ఎట్టి హర్తాళ్ లేదు. పట్టణం మామూలుగా నడిచిపోతున్నది.

ఈ పట్టణంలో నిన్నటి పోలీసుకాల్పులు జరగలేదని పి టి ఐ విలేఖరి కబురుచేసి తెలుపుతున్నాడు. అయితే పోలీసుమధ్య, ప్రజలమధ్య ఘర్షణఒకటి జరిగి, ఏతిత్పలితంగా ఆర్గురుపోలీసులు, 11 మంది ఇతరులు గాయపడ్డారు. పోలీసులు సామాన్యంగా లాఠీచార్జి చేశారు. ఈ సంఘటనలను పురస్కరించుకొని పోలీసులు 56 మందిని అరెస్టుగూడా చేశారు.

రాలు కలిగిన భూస్వాములు రైతులను విశేషంగా తొలగించిన విషయం నేను స్వయంగా తెలుసుకొన్నాను. అట్టి రైతుల కష్టాలను నిజంగా తొలగించటానికి అవసరమైన భూసంస్కరణలను అమలు జరుపకుండా శాస్త్రీయమైన పరిహారం మార్గమును అనుసరించవంత మాత్రాన ప్రయోజనంలేదు. దున్నేవానికి సర్వస్వామ్యహక్కులు ఉండాలని వెనుక ప్రకాశంకమిటీ భూసంస్కరణలను గూర్చి విచారణచేసి ఒక నివేదిక అందజేసింది. ఆ నివేదిక ఇప్పటివరకు ప్రజలకు తెలుపబడలేదు. ఆర్డినెన్సుద్వారా ఇంత ప్రధానవిషయమును అమలుజరపటం సబబుకాదు. అసెంబ్లీ ఆర్డినెన్సును శాసనంగఅంగీకరించిందని యధాతథముగ ముద్రవేయక జాగ్రత్తగ స్వబుద్ధిని ఉపయోగించి పరిశీలించవలెనని యీ సభవారినికోరుతున్నాను. పంటలో వాటాలవిషయం చూద్దాము. భూస్వామికి 60 వంతులు ఇచ్చారు. దున్నేవాడికి భూమి అనుకూలే లోజుల్లో ఇది అన్యాయంగ వుంది. ప్లానింగు కమిషన్ కూడ భూస్వామికి అయిదింట ఒక భాగము ఇవ్వాలని సూచించారు. పక్రమపైన భూమిసంస్కరణలు జరుగవలసివుంది. ప్రజలహక్కులను రక్షించుటకు వారికి దుష్పరిపాలనయెడల అసమ్మతి తెలుపుటకు ఇక్కడికి వచ్చాను.

శ్రీ వి చక్రయ్యచెట్టిగారు రైతుకు ఎక్కువసౌకర్యాలు కలుగచేయవలసి వుందని అన్నారు.

అంతటితో సభ శనివారంఉదయం 9 గంటలకు వాయిదాపడింది.

పంటలో కౌలుదార్ల-భూస్వాముల వాటాలు

మదరాసు, డిసెంబర్ 4 తంజావూరు రైతు పాలేళ్లి రక్షణబిల్లులోని పంట పంపిణీ, కౌలు స్థిరత్వములాంటికి వెండివ సూత్రాలను ఎంతవరకు రాష్ట్ర వ్యాప్తముగా అమలు జరపుటకు వీలున్నదీ డిపార్టుమెంట్లు పరిశీలన ప్రారంభించినట్లు తెలుస్తున్నది.

"లడక్‌ను ఇండియాలో కలిపి కేంద్రపరిపాలనలో వుంచాలి"

లామా కౌశల్ బకుళ అభిభాషణ

రైతులకు ఋణాలిచ్చే వ్యవసాయ బ్యాంకులు

రిజర్వుబ్యాంకు కార్యకలాపాల విషయమై శ్రీ మహావీరత్యాగి ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 4 'గ్రామసీమలలో పరపతి సౌకర్యాలను కల్పించేటందుకు వ్యవసాయ బ్యాంకులను స్థాపించే సమస్యను రిజర్వుబ్యాంకు చేపట్టింది. రిజర్వుబ్యాంక్ ఆఫీసర్లు వివిధ రాష్ట్రాల్లో పర్యటిస్తూ, ఇట్టి బ్యాంకులను హెచ్చుగా స్థాపించాలనిని శాస్త్రీయ ప్రభుత్వాలకు సలహా యిస్తున్నారు' అని ఆదాయ, వ్యయశాఖ మంత్రి శ్రీ మహావీరత్యాగి నేడు ప్రజాసభలో ప్రకటించారు.

గ్రామబ్యాంకుల విచారణసంఘం వారి సలహాలను ఆచరణలో పెట్టే విషయమై శ్రీ సామంతా గారు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ త్యాగిగారు యిలా అన్నారు "ఈ సలహాలలో చాలా భాగమును ఆచరణలో పెట్టే కర్తవ్యము రిజర్వుబ్యాంకు పైనను, రాష్ట్రీయ ప్రభుత్వాలపైనను వున్నది. ట్రెజరీలు, సబ్ ట్రెజరీలు పుచ్చుకోదగిన ద్రవ్యపరిమితులను హెచ్చించే విషయమై విచారణసంఘం చేసిన సలహాలపై భారతప్రభుత్వం చర్చ ప్రారంభించింది. పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంకు వ్యవస్థను పునర్నిర్మించే విషయమై సంఘం యిచ్చిన సలహావిషయమై గూడా భారతి ప్రభుత్వం చర్చ ప్రారంభించింది. పరపతి సౌకర్యాలను గూర్చి విచారించడానికి యేర్పరుపబడిన ఒక ముఖ్యకమిటీ నివేదికకోసం ప్రభుత్వంవారు వేచివున్నారు. దేశమంతటా పరిపతికొరకల సౌకర్యాల విషయమై ఈ సంఘం విచారణ జరుపుతున్నది. ఈమాసాంతమున ఈ సంఘం నివేదిక పంపగలుగుతుంది. ఈ పథకము ప్రకారం చిన్న ఇండస్ట్రియల్ బ్యాంకు 30 శాఖలతోనూ స్థాపించాల్సి వుండెను. ఇదివరకే వారు 15 బ్యాంకులుస్థాపించారు. రిజర్వుబ్యాంకు చట్టానికి ప్రభుత్వంవారు ఒక సవరణ బిల్లును ప్రవేశపెట్టి వుండిరి. ఈసవరణ బిల్లు పనుసరించి కొంతివరకు వ్యవసాయంక్రిందికి, కొంతివరకు పరిశ్రమలక్రిందికి వచ్చే కార్యకలాపాలకు అవగా వెన్నఉత్పత్తి, పట్టుపై పాట్టు తీసివేయడము మున్నగు కార్యకలాపాలకు ఋణసౌకర్యాలు యేర్పడతవి. వ్యాపార కార్యకలాపాలకు మూడు నెళ్ళవరకున్నూ, వ్యవసాయ కార్యకలాపాలకు 15 నెలల వరకున్నూ ఋణాలు యివివరకే మంజూరైనవి. వ్యవసాయ కార్యకలాపాల సందర్భమున ఈకాలపరిమితి 5 సం॥ వరకు పొడిగించబడుతుంది.

కర్నాటక సంగీత నిలయము

'కర్నాటక సంగీత పరిషత్తు స్థాపన విషయమై కేంద్ర ప్రభుత్వంవారు దక్షిణ రాష్ట్రాలకు కొన్ని సూచనలు అందజేసింది. ఇంకా వారు ఈసూచనలను అంగీకరించలేదు' అని విద్యా, సహజసంపత్తి శాఖ డిప్యూటీమంత్రి శ్రీ కాళీపదేసమాలవ్యా గారు నేడు ప్రజాసభలో ప్రకటించారు.

ప్రశ్నలకు సమాధానమిస్తూ మాలవ్యాగారు ఇలా అన్నారు 'ఈపద్ధతులపై వచ్చే హింసా పంగీత పరిషత్తును యేర్పరచదలుస్తున్నాము. అంత్యనిర్ణయం ఇంకా జరగలేదు. కర్నాటకసంగీత పరిషత్తుతో సంబంధం కలదక్షిణ రాష్ట్రాల నుండి సమాచారం తెలియగానే సూచనను ఆచరణలో పెటుతాము"

తమ కర్నాటక సంగీత పరిషత్తుకు ద్రవ్య సహాయం కావాలని మద్రాసు రాష్ట్రం కోరిందాకి అని అడగ్గా మాలవ్యాగారు ఇలా అన్నారు: ద్రవ్యసహాయం విషయమై మద్రాసు ప్రభుత్వానికి కేంద్రప్రభుత్వానికి మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినాయి. ఖర్చంతా కేంద్రమే భరించాలని మద్రాసు ప్రభుత్వం కోరింది. ఖర్చులో మూడోవంతు మాత్రమే భరించడానికి కేంద్రం సిద్ధంగా వుండింది.

అభ్రకపు తుక్కు ఎగుమతి నిషేధించే సూచన

రెండు మూడేండ్ల వరకు అభ్రకపు తుక్కు (స్క్రాప్‌మైకా) ఎగుమతి నిషేధం కూడ ఒకటి. ప్రభుత్వంవారి విచారణలో వున్నదని మాలవ్యాగారు మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలిపారు. ఈ దేశము నుండి ఎగుమతి అయ్యే అభ్రకపు తుక్కు నుండి కృత్రిమ అభ్రకం తయారుచేసే ప్రయత్నాలు విదేశాల్లో జరుగుతున్నాయి. అభ్రకపు తుక్కు ఎగుమతి నిషేధించడం వల్ల కృత్రిమ అభ్రకం సృష్టి నివారించవీలుకావచ్చునని ప్రభుత్వం తలుస్తున్నది. భారతదేశం ఎగుమతి చేసే అభ్రకపు తుక్కు ప్రపంచ అభ్రకపు తుక్కు వాణిజ్యంలో 100కి 80 భాగాలు వ్యాపారం, వాణిజ్యశాఖవారు ఈ విషయాన్ని గూర్చి ఆలోచిస్తున్నారు అని మాలవ్యాగారు అన్నారు.

భూదాన యజ్ఞముక్రింద తమిళనాడులో 6800, కేరళ ప్రాంతంలో 5700 యకరాలు దానముగా లభించిందని శ్రీ శంకరరావుదేవు తెలియజేశారు.

న్యూఢిల్లీ, డిసెంబరు 1: లడక్‌ను మూటిగా ఇండియాతో కలిపి కాన్ని కేంద్రపాలిత కాష్ట్రంగా వుంచాలని లామా కౌశల్ బకుళ నేడు యు పి ఐ విలేఖరితో మాట్లాడుతూ అన్నారు.

లడక్ ఇండియా క్రిందవున్నట్లయితే, మతానికి, సంస్కృతికి పుష్టలమైన రక్షణ వుంటుంది. ఇండియా లౌకికరాజ్యంగా వుండటం, మారణకీయ ఆశయాలకు అనుగుణంగా వుండి అని కూడా ఆయన ఈ సందర్భంలో అన్నారు.

అదీకాక ఇండియాలో చేరడంవల్ల లడక్‌కు రక్షణ, సుఖశాంతి వుండగలదని గూడా ఆయన వివరించారు. పైగా సంస్కృతి, విభూతి పెంపొందడానికి గూడా ఇండియాలో చేరడమే యోగ్యం అని ఆయన చెప్పారు.

ఈ విషయాలను అన్నింటిని ఇట్లా వుంచివా, మేము కాశ్మీర్ లోవున్నా, ఇండియాలో చేరినా, మాకు మాత్రం, అంతరంగికంగా స్వేచ్ఛ వుండాలి. పంచాయతీ రాజ్యంగా మేము పెంపొందదలచుకున్నాం. ఆ స్వాతంత్ర్యం మాకు వుండాలి అన్నారు.

కాశ్మీర్ స్వతంత్రంగా వుండదలచుకుంటే పక్షంలో తాము, ఆ రాజ్యంలో ఒక భాగంగా వుండదలచుకోలేదని గూడా ఆయన స్పష్టం చేశారు. కాశ్మీర్ పూర్తిగా ఇండియాలో చేరాలి. ఇండియా రాజ్యాంగం పూర్తిగా పట్టాలి. పూర్వం లడక్‌కు, కాశ్మీర్‌కువున్న సంబంధం అల్లా మహారాజావల్ల ఏర్పడింది. ఇప్పుడు మహారాజపదవి రద్దయిపోయింది. గాబట్టి, ఆ సంబంధం గూడా రద్దయిపోయింది. తిరిగి యువరాజ కరణ్‌సింగ్‌ను రాష్ట్రాధిపతిగా ఎన్నుకోవడంవల్ల పరిస్థితి కొంచెం బాగుపడింది. ఎటువంటి తగాదా రాకుండాఅపింది అని ఆయన చెప్పారు.

ప్రజాపరిషత్తు ఉద్యమాన్ని గూర్చిన ప్రశ్నలకు సమాధానంఇస్తూ, ఆ ఉద్యమానికితమకు, ఆపరిషత్తుకు తమకుఏవిధ సంబంధంలేదని లామా కౌశల్ స్పష్టం చేశారు. ప్రస్తుతం కాశ్మీర్ లో ఏర్పడివున్న పద్ధతి పరిపాలన లడక్ వాసులకు నచ్చలేదని, ప్రభుత్వంలో లడక్ వాసులు ప్రాతినిధ్యం లేకపోవడం, ఇండియా పార్లమెంటులో పభ్యత్వంలేకపోవడం చాలా అసంతృప్తిని కల్గిస్తున్నదని చెప్పారు.

పరారీయైన యామిన్ జుబేరీ అస్తిపాస్తులు

కాందిశీకాస్తిగా పరిగణన

హైదరాబాదు, డిసెంబరు 4 లాయకాలీ మంత్రివర్గంలో ఒకడైయుండిన యామిన్ జుబేరీయొక్క, మరి 6 గురియొక్క అస్తిపాస్తులు కాందిశీకుల ఆస్తులుగా ప్రకటింపబడినవి. జుబేరీగారు ఈ ఆర్డరులో ఇక్కడినుంచి మకాంఎత్తివేసి పాకిస్థానుకు చేరుకున్నారు.

సభలూ సమావేశాలపై ఆంక్ష

హైదరాబాదు, డిసెంబరు 4 నేడు మొదలుకొని వారంరోజులపాటు హైదరాబాదు శాసనసభా భవనానికి రెండుఫర్లాంగులదూరంలో ఎక్కడా సభలూ సమావేశాలు జరపడంగాని, ప్రదర్శనలు చేయడంగాని, ఆయుధాలు పటుకొని తిరగడంగాని కూడదని అంతువిధిస్తూ హైదరాబాదు పోలీసు కమిషనరు నేడు ఉత్తరువు చేశారు.

కార్మికుల ఉసిగొలిపి: పోలీసుల అటకాయింపు

హైదరాబాదు, డిసెంబరు 4 హైదరాబాదు శాసనసభా సమావేశం జరుగుతున్న పురమందిరానికి సుమారు రెండు ఫర్లాంగులఅవతల పురమందిరం వైపు వస్తూవున్న ఒకమిల్లు కార్మికుల ఉసిగొలిపిన నేడు సాయంత్రం పోలీసులు అటకాయించారు.

నగరంలోనూ, సంస్థానంలో తిరిగి తిరగాడుతున్న కొన్ని బట్టలమిల్లులు అవలంబిస్తూవస్తున్న కార్మికప్రతికూల పద్ధతులకు నిరసనగా పోలీసు యంయల్ ఏ తూర్పు 1 వ కేడీనుంచి పొగిస్తున్న నిరసనప్రదర్శనం నంగతి తుముఖ్యమంత్రి రామకృష్ణరావుగారి దృష్టికితెచ్చేటానికి తేవడానికై ఒక విజ్ఞప్తి పట్టుకొని ఆ కార్మికులు శాసనసభ వైపు ఉసిగొలిపుగా వెళ్లుతూవుండినారు.

అంతట మరొక పోలీసు యంయల్ ఏ తూ రాజారాంగారు పోలీసులు అటకాయించిన ఆ స్థలానికివెళ్ళి ఉసిగొలిపు కారులవద్దనుంచి ఆ విజ్ఞప్తి పత్రం పుచ్చుకొనివెళ్ళి జానారెడ్డి దరిమిలాను ముఖ్యమంత్రికీ, కార్మికమంత్రికీ, హోంమంత్రికీ అందజేశారు.

పార్వతీపురం తాలూకా చివజొండపల్లి గ్రామంలో పంథవించిన అగ్నిప్రమాదం గురించి శ్రీ కోతుల సుబ్బయ్యగారు గురువారం వ్యవసాయమంత్రి డా॥ ఆర్ కాసకేశవరావుగారికి తెలుసుకొని ఇప్పు కాలిపోయినవారికి కలవ సహాయం చేయించాలని చెప్పారు.

మణిపూర్‌లో సలహా దారుల ప్రభుత్వం

మూడు మాసాల్లో ఏర్పాటు

ఇంఫాల్, డిసెంబరు 4: మణిపూర్ రాజ్యంలో మూడు నెలలలో సలహాదార్ల పరిపాలనను ఏర్పాటు చేస్తారు. సర్వాంగ సంపూర్ణమైన శాసనసభను మాత్రం ఇప్పుడప్పుడే ఏర్పాటు చేయడం జరక్కపోవచ్చు. భారత హోంమంత్రి డా॥ ఖట్జూ నేడిచ్చిన పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ వివరించారు.

మణిపూర్ను అస్సాంలో కలపాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదా అన్న ప్రశ్నకు సమాధానం ఇస్తూ, అట్టి ఆలోచన ఏమీ ప్రభుత్వానికి లేదని డా॥ ఖట్జూ వివరించారు. ఇతఃపూర్వం చురాచాంద్‌పూర్‌లో జరిగిన ఒకసభలో మాట్లాడుతూ, జేకంలో ఆదిమవాసుల సమస్యలను గూర్చి పరిశీలనజరిపే నిమిత్తం ఒక కమిషన్‌ను ప్రభుత్వం నియమించనున్నదని, ఆదిమజాతులకు, గిరిజనులకు శ్రేయస్సును చేకూర్చేనిమిత్తం ప్రభుత్వం కోట్ల రూపాయలను నుంజూరు చేసివున్నదని ఆయన వ్యక్తం చేశారు.

ఆదిమవాసుల అభివృద్ధి నిమిత్తం మణిపూర్ ప్రభుత్వం స్కూళ్లను తెరుస్తున్నది. మీరంతా బాగా చదువుకొని, డాక్టర్లు ఇంజనీర్లుకావాలి. అదీకాక సైన్యంలో గూడా మీరు సుధీంగా చేరవచ్చు అని ఆయన వారిని ఉద్బోధించారు.

మణిపూర్ ఆదిమజాతి ఫెడరేషన్ వారు హోం మంత్రికి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. అందులో వారు కేంద్రంలో ఆదిమవాసుల వ్యవహారాల పేరుమీద ఒక మంత్రి వుండాలని కోరారు.

డా॥ ఖట్జూ ఇంఫాల్‌నుంచి వెంటనే ఢిల్లీకి బయలుదేరి వెళ్లిపోయారు. ఢిల్లీలో పార్లమెంటులో, యీ మణిపూర్ ఆదిమజాతులను గూర్చి కొన్ని ప్రశ్నలు గూడా వచ్చాయి. ఆ ప్రశ్నలువారివద్ద వున్న ఆయుధాలను సేకరించడాన్ని గూర్చినవి. వీటికి సమాధానం ఇస్తూ ఇంతవరకు వారివద్దనుండి, 2411 జపాను రైఫిళ్లు, 1190 బ్రిటిషు రైఫిళ్లు, 58 అమెరికన్ రైఫిళ్లు, 20 చైనా రైఫిళ్లు, 8 చైనా తుపాకులు, 24 బ్రిటిషు మిషన్ తుపాకులు, 5 మూడు ఇంచి మోర్టార్లు, ఒక రెండు ఇంచి మోర్టారు, 8 టాంకు విధ్వంసక శతఘ్నులు, 69 టామీ తుపాకులు, 96 స్టెన్ తుపాకులు, 27 బ్రెన్ తుపాకులు, 74 జపాను మిషన్ తుపాకులు, 61 పిస్తోళ్ళు, రివాల్వర్లు, 2 ధాంపన్ మిషన్ తుపాకులు, 4 ఆటోమేటిక్ తుపాకులు, 868 గ్రనేడ్‌లు, 136775 గుళ్ళు ఇవి సేకరింపబడినట్లు హోంమంత్రి వ్యక్తం చేసారు. వీటిని వారు ఇవ్వకపోతే యిచ్చి వేసారా అని ఒకరు ప్రశ్నించగా డా॥ ఖట్జూ అవును అని సమాధానం యిచ్చారు.

అభిప్రాయ ప్రకటనకు అమెరికాలో ఆటంకాలు

సుప్రీంకోర్టు న్యాయమూర్తి విలియం డగ్లస్ తీవ్రవిమర్శ

న్యూయార్కు, డిసెం 4 అమెరికాలో అభిప్రాయ ప్రకటన ఈనాడు అరికట్టబడుతున్నట్టుగా, అదివరకే చరిత్రలో ఎన్నడూ జరగలేదని సుప్రీంకోర్టు న్యాయమూర్తి విలియం డగ్లస్ అన్నారు. అభిప్రాయ ప్రకటన విషయంలో ఈనాడున్నభయం జైలులో పడతామేమోనని కాదనీ, ఉద్యోగం పోతుందేమోననీ ఆయన అన్నారు.

ఆంధ్రప్రాంత సమస్యలపై ప్రజాసభలో ప్రశ్నోత్తరాలు

శ్రీకాకుళం జిల్లాలో మేలురకం నార పండించడానికి అవకాశాలు

[ఆంధ్ర పత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, డిసెంబరు 8: వంశధార, నాగావళి ప్రాజెక్టులను నిర్మించిన తర్వాత శ్రీ విశాఖ, శ్రీకాకుళంజిల్లాలలో మేలురకమైన నారను పండించటానికి వీలవుతుందని వాణిజ్యపరిశ్రమల మంత్రి నేడు ప్రజాసభలో శ్రీ బి రాజగోపాలరావుకు వ్రాతపూర్వకంగా తెలియజేశారు. 1959లో మంచినారను పండించటానికి వీలుంటుందేమోనని కొన్ని పరిశోధనలు శ్రీకాకుళం ప్రాంతాల్లో చేయబడ్డాయని, కాని ప్రస్తుత స్థితిలో అది సాధ్యంకాదని తేలిందని మంత్రి తెల్పారు. బిల్లుబారను అమ్ముటానికి ప్రభుత్వం చేయదగు సౌకర్యాలను గూర్చి శ్రీకాకుళంజిల్లా నార ఉత్పత్తిదారుల సంఘంనుంచి ఒక విజ్ఞప్తి వచ్చిందని, మద్రాసుప్రభుత్వంనుంచి కూడా ఈ విషయమై సూచనలు వచ్చినవని, ఆ సూచనలను మద్రాసుప్రభుత్వపు అనుమతిని తీసుకున్న తర్వాత ప్రకటిస్తామని మంత్రి తెల్పారు.

కందేల్‌రోడ్డు స్టేషన్ అభివృద్ధి

కందేల్ రోడ్డు స్టేషన్ (విజయనగరం-రాయపూర్ మార్గం) లో ప్రయాణీకులకోసం సామాన్య రవాణాకోసం బుకింగ్ ఆఫీసును ఏర్పాటు చేయటం ఎంతవరకు లాభకరంగా ఉంటుందో పరీక్షింపబడుతున్నదని, నారాలరోడ్డు స్టేషన్‌లో అలాంటి ఏర్పాటులు లాభదాయకంకావని నిర్ణయింపబడిందని రైల్వేమంత్రి వ్రాతపూర్వకంగా తెలిపారు.

మూర్తెల్-పిశింద్రాబాదు రైల్వేమార్గ నిర్మాణం ప్రభుత్వాలోచనలో లేదని, రైల్వేమంత్రి నేడు ప్రజాసభలో శ్రీ పులి వీరాస్వామి (మహబూబ్ నగరం) కి తెలియజేశారు.

రామగుండం-బైలాదుల మార్గం

రామగుండం నుంచి బైలాగుల (బస్తర్) కు ఒక రైలుమార్గం వేయాలని 1849 లో పరిశీలనలు చేయబడినాయని, కాని ఆ ప్రయత్నం విరమింపబడిందని కూడా శ్రీ వీరాస్వామికి రైల్వేమంత్రి తెల్పారు.

టెలిగ్రాఫ్ టెలిఫోన్ సౌకర్యాలు

హైదరాబాదు రాష్ట్రంలో 1951, 1952 సంవత్సరాలలో నెలకొల్పబడిన టెలిగ్రాఫ్, టెలిఫోన్ కార్యాలయాలు స్వయంపోషకంగానే పని చేస్తున్నవని-రాష్ట్రంలో మొత్తం 36 టెలిగ్రాఫ్ ఆఫీసులు, 16 టెలిఫోన్ కాల్ ఆఫీసులు నెలకొల్పినారని, సైదాబాదులో టెలిఫోన్ ఎక్సేంజి పెట్టబడిందని, తంతితపాలామంత్రి వ్రాతపూర్వకంగా శ్రీ హనుమంతరావు వైష్ణవ్‌కు తెల్పారు.

కొండూరు-హైదరాబాదు రోడ్డు నిర్మాణం శాశ్వతికరోడ్డు నిర్మాణ పథకంలో చేర్చబడిందని, కాని ఆ రోడ్డు కర్నూలునుంచి పోవాలా లేక రాయచూరుమీదుగా పోవాలా అనేది నిర్ణయంకాలేదని రవాణామంత్రి నేడు ప్రజాసభలో శ్రీ పులి రామస్వామికి తెల్పారు. కర్నూలుమీదుగా అయితే కృష్ణపైన ప్రత్యేకంగా వంతెనను కట్టవలసి వస్తుందని, రాయచూరుమీదుగా అయ్యేటట్లయితే తుంగభద్రపైన ప్రత్యేకంగా వంతెను కట్టవలసి వస్తుందని మంత్రి తెలియజేశారు. ఏదైనా ఈ రోడ్డునిర్మాణం 1957-58 లో పూర్తిఅయిపోగలదని తెలిపారు.

'పాలితదేశాల రాజకీయాభివృద్ధి విషయమై నివేదికలు పంపాలి'

పాలకదేశాలకుసమితిసాంఘికసంఘఆదేశము

ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 4 -- పాలకదేశాలవారు తాము పాలించే దేశప్రజల రాజకీయాభివృద్ధి విషయమై నిచ్చికంగా నివేదికలుపంపాలని సమితి సాంఘికసంఘం గతరాత్రి సలహా యిచ్చింది. బ్రిటన్ మున్నగు పాలకదేశాలు తీర్మానాన్ని ప్రతిఘటించాయి. కమ్యూనిస్టుదేశాలు, ఆసియాదేశాలు, లాటిన్ అమెరికన్ దేశాలు తీర్మానాన్ని సమర్థించాయి. పాలితదేశాల ప్రజలు దాంతివరకు స్వయం నిర్ణయాధికారమును వలయిస్తూవున్నది, ప్రజల స్వపరిపాలనాశక్తిని పెంపొందించడానికి ఎట్టిచర్యలు తీసుకొన్నది, ప్రజాస్వామిక రాజకీయ సంస్థలను క్రమేపీ నిర్మించడానికి ఎట్టి చర్యలు తీసుకొన్నది పాలకదేశాలు తాము క్రమంతప్పకుండా పంపేనివేదికల్లో తెలపాలని తీర్మానం కోరుతున్నది.

"స్వయం నిర్ణయాధికారం పట్ల ప్రపంచమువందలి అన్ని దేశాలవారికి ఆదరభావం కలిగించేపలహానుతియారు చేయాలని, ఇట్టి గౌరవాదరములు కలిగించడానికి మార్గాలు సూచించాలని సమితి ఆర్థిక సాంఘిక సంఘం మానవ హక్కుల కమిషన్ కోరాలి" అని పథివాసుచేసిన మరొక తీర్మానం తెలుపుతున్నది.

అనేక ప్రదేశాల్లో ఉజ్వలమైన ఉల్కాదర్శనం

మద్రాసు, డిసెంబరు 5 గతరాత్రి 6-14 కు ఆకాశమువందలి ఉత్తర భాగంలో సూర్యునుంచి వచ్చిరూనికి వెళ్లుతున్న జీవిప్యమాశమైన ఒక జ్యోతి కనిపించిందని వేలూరు నుంచి వచ్చిన వార్త తెలుపుతున్నది. గతరాత్రి 6-15, 6-25 గం మధ్య మద్రాసు నగరానులుకూడా ఉల్క వంటి మహోజ్వల జ్యోతిని ఆకాశంలో చూచారు. ఈజ్యోతి దాదాపు 20 సెకండ్ల పాటు ఆకాశాన్ని ప్రకాశవంతంగా చేసింది. ఏదో ఒకగ్రహముఒక ప్రదేశాన్నుంచి మరొక ప్రదేశానికి కూరుతూ వుండడం వల్లఇదిజరిగివుండవచ్చునని శాస్త్రపరిశోధకాలయంవారు అంటున్నారు. విజయవాడలో గూడా ఆ దేశపులు ఈ దృశ్యాన్ని చూచారు. ఉజ్వలమైన ఒక జ్యోతి ఆకాశంలో ఒక వైపునుంచి మరొక వైపుకు వెళ్ళడం వారు చూచారు. ఈజ్యోతి ట్రాంక్యు బారు లోగూడా కనిపించినట్లు అక్కడి నుండి వార్తవచ్చింది.

కాంగ్రెస్ అధ్యక్షతకు మూడు నామినేషన్లు

నెహ్రూ, నిజలింగప్ప, లాల్ బహద్దూర్ శాస్త్రి

న్యూఢిల్లీ, డిసెంబరు 4 కాంగ్రెసు అధ్యక్షు ఎన్నికకు పండిత జవహర్‌లాల్ నెహ్రూ ఎస్ నిజలింగప్ప, లాల్ బహద్దూర్ శాస్త్రిగారల పేర్లు సూచింపబడినవని ఎన్నికల రిటర్నింగు ఆఫీసరు శ్రీబల్వంత్‌రాయ్ మెహతా నేడు ప్రకటించారు. నామినేషన్లు దాఖలు చేయడానికి విన్న అఖరుతో ఐదు పండిత నెహ్రూ పేరు సూచిస్తూ 14 నామినేషన్లు, లాల్ బహద్దూర్ శాస్త్రిపేరు సూచిస్తూ ఒక నామినేషను వచ్చాయి.

పండిత నెహ్రూకు పశ్చిమబెంగాలు ప్రతినిధులనుండి మూడు నామినేషన్లు, ఢిల్లీ మధ్యభారత, బీహార్, మైసూరు, హైదరాబాదు, తమిళనాడు ఉత్తర ప్రదేశ్ శాఖలూరులనుండి ఒక్కొక్క నామినేషను, బీహారు, తమిళనాడు, ఇంకా వివిధప్రదేశ్ ప్రతినిధులనుండి ఒక సంయుక్త నామినేషనువచ్చాయి. శ్రీనిజలింగప్పగారి మైసూరునుండి ఒక నామినేషను, కర్నాటకమునుండి రెండు నామినేషన్లు వచ్చాయి.

నామినేషన ఉపసంహరణకు ఆఖరు తేదీ డిసెంబరు 11.

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 5

బంగారు-వెండి నేటిమధ్యాహ్నం 1 గంటకు పవరసు 1-కి ఎడ్వర్డుబొమ్మ పేట్నుటాక్సుతో సహా తు 59-0-0

పెట్టబంగారు తులం తు 80-12-0

యూస బంగారు తు 79-4-0

పీమవెండి తులం100కి రెడి 147 0-0

వెండి తులం 1-

మధ్యప్రదేశ్ విద్యావిధానంలో సంస్కరణలు

తారాచంద్ కమిటీ సూచనలు

నాగపూర్, డిసెంబరు 8 మధ్య ప్రదేశ్ ప్రభుత్వంవారు నియమించిన విద్యావిచారణ సంఘం వింతితి న ప్రణాళికను ఒక దానిని సిఫార్సు చేసింది ఈ కమిటికి శ్రీ తారాచంద్ అధ్యక్షులుగా పనిచేశారు

ఈ పథకం ప్రకారం విద్యాబోధనను అన్నిదశిలలోను సమగ్రంగా నిర్వహించడానికి వీలుకలుగుతుంది ఈ పథకంక్రింద ఖర్చు 2784 లక్షల 56 వేలు. ప్రాథమిక దశలో ఖర్చు ఎక్కువ అది 1668.7 లక్షలుగా కమిటీవారు అంచించారు విద్యార్థులకు 14 ఏళ్లు వచ్చేదాకా నిర్బంధ ఉచితవిద్య ఏర్పాటుచేయటం అన్నది ప్రస్తుతం ఆచరణయోగ్యం కాదని కమిటీవారు అభిప్రాయపడ్డారు

ప్రస్తుతం రాష్ట్రంలోవున్నవారి విద్యావిధానం పరిస్థితులకు అనుగుణంగా లేదని అతిపురాతనమైన పద్ధతులలో పడుతున్నదనీ, అందువల్ల ఈ విద్యావిధానంలో పెద్ద మార్పులు అవసరమనీ కూడా కమిటీవారు భావిస్తున్నారు నాగపూర్ విశ్వవిద్యాలయాన్ని సంస్కరించటం విషయమై కూడా కమిటీవారు కొన్ని సిఫార్సులు చేశారు.

ఈ విశ్వవిద్యాలయంలో విద్యాబోధనకు విపులమైన సౌకర్యాలు ఏర్పాటుచేయటం, రాష్ట్రంలో వివిధ కళాశాలలను తన ఇలాకాలోకి తెచ్చుకోవటమూ అవసరమనీ, వ్యవసాయ కళాశాలలూ పాంతికళాశాలలూ విరివిగా ఏర్పాటుచేయాలనీ, వీరు సూచించారు.

యూనియన్ ఆహారమంత్రి రాక

యూనియన్ ఆహార మంత్రి (రఫీ అహమ్మద్ కిద్వాయిగారుకూడా అదే విమానంలో ఇవ్వాళ మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు వారికి విమానాశ్రయంవద్ద ఆహార కార్యదర్శి శ్రీ ఆర్ యం సుందరం, ప్రాంతీయ ఆహారకమిషనర్ మహబూబ్ మయాన్ తదితరులు వారికి స్వాగతం పలికారు.

రాయవరం గ్రామానికి శ్రీ ఎస్ కె దేరాక

రాయవరం, నవంబరు 28 ఈ గ్రామానికి భారతప్రభుత్వ కమ్యూనిటీ ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటరు శ్రీయస్ కె దేరాగారు, డైరెక్టరు శ్రీ టి ఎస్ రామచంద్రన్, శ్రీ మాగంటి బాపినీడు ప్రభృతులు యీదినం వచ్చారు వారు పశువైద్యశాలకు ప్రారంభోత్సవం చేశారు పాయంత్రం హైస్కూలులో బహిరంగసభ జరిగింది. శ్రీ తిమ్మలపూడి వెంకటనుబ్బారావు చౌదరి, యం యల్ ఏ గారు పశువుల ఆసుపత్రికిగాను పదివేలు ఖరీదుచేసే భవనాన్ని శ్రీ పుండుబల్లి సత్యనారాయణమూర్తిగారు హరిజనుల గృహనిర్మాణానికిగాను 5 ఎకరాల భూమిని, దానంచేస్తూ, ఆ పత్రాలను శ్రీ దేరాగార్కి సమర్పించారు శ్రీ దేరాగారు ప్రసంగిస్తూ గ్రామస్థుల ఔదార్యాన్నీ, కృషినీ అభినందించారు రాష్ట్రవిషయమై ప్రస్తావిస్తూ శ్రీ దేరాగారు, తాను బెంగాలీ అయినప్పటికీ ఆంధ్రులు రాష్ట్రావాంఛ సమంజసమైనదని భావిస్తున్నానని, అంధ్రులు ఏవిషయాలనూ యితరులకు తీసిపోరనీ, అన్నారు. శ్రీ మాగంటి బాపినీడుగారు దేశగారి ఆంగ్లోపన్యాసాన్ని తర్జుమాచేశారు బాలికల జాతీయగీతంతో సభముగిసింది

ఉద్యోగ వార్తలు

మదరాసు, డిసెంబరు 2 శ్రీయం ఈ పతిరావుగారు ప్రస్తావే శ్రీ వి కృష్ణారెడ్డిగారిని ప్రమోటుచేసి పశ్చిమగోదావరిజిల్లా ప్రాహిబిషన్ ఆఫీసరుగా నియమించారు

జిల్లాజడ్జి శ్రీ సి ఎస్ చౌదరిగారికి గత జూన్ 30 గత 6 నెలల 6 రోజులు శెలవు మంజూరుచేశారు

కొవ్వూరు డి॥ ము॥ కోర్టులో

O S 432/1944 E P 5F4/1952

వాది: వేదుల సత్యనారాయణమూర్తి

ప్రతివాదులు: పాముపేడం రామస్వామి శాస్త్రి వగయిరాలు

ఈ నంబరులో 2 to 6, 9 & 12 ప్రతివాదులకు డిక్రీ అమలు నోటీసులు పేలను కురతులు నిర్ణయించుట విషయమై నోటీసులకు 9-12-1952 తేదికి వాయిదా అయివున్నది సదరు తేదీ పగలు 11 గంటలకు పదిగ్లు ఖుద్దున కాని, వకీలుగారి ద్వారాగాని హాజరై వారికి కల ఆక్షేపణలు తెలియ పర్చుకోవలెను లేనియెడల పదిర్ల పరోక్షమున డిక్రీ అమలుకు వుత్తరువు చేసి పేలము కురతులు నిర్ణయించడ మగును

ప్రతివాదుల పేర్లు, గ్రామము —— 2 పాముపేడం శీతిమ్మ, 3 యీ కృష్ణమూర్తి, 4 యీ వరశింహమూర్తి, 5 యీ వెంకటేశ్వరు, 6 యీ వెంకటసుబ్రహ్మణ్యం, 9 యిందుకూరి లక్ష్మీపతిరాజు, 12 లంకలపల్లి అప్పలస్వామి, 2 to 6 & 12 ప్రతివాదులు పాకలచింతపల్లి అగ్రహారం, 9 ప్రతివాదిరువ్వ కొవురుపులు

భామిశెట్టి లక్ష్మీవెంకటరమణారావుగారు, డిక్రీహోల్డరు తరపు అడ్వకేటు

వినుకొండతాలూకాలో పేదల ఇక్కట్లు

సహాయానికి అభ్యర్థన

వినుకొండ, నవంబరు 29 గుంటూరుజిల్లా వినుకొండ తాలూకాలో వర్షాభావంవల్ల పంటలు పూర్తిగాపోయే స్థితిలో ఉన్నదనీ, ఈ తాలూకాకు సహాయరాయలసీమ మాదిరిగా పరిగణించి కరవుపనులు ప్రారంభించాలనీ, పేదరైతులకు, కార్మికులకు ఇతోధికంగా అప్పులిప్పించడం చాలా అవసరమనీ, గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘం అడ్ హాక్ కమిటీ సభ్యుడు శ్రీ బండా సుబ్బారావుగారు ప్రకటన చేస్తున్నారు

ఈ తాలూకా జనాభాలో ఎక్కువమంది మాలివారి చేనుకుని పొట్టపోసుకుంటేవారనీ, ఈ సంవత్సరం పత్తి, జొన్న పైరులు బాగా దెబ్బతిన్నవనీ, పశువుల మేతకు కూడా చాలా కటకటగా వున్నదనీ, క్రిందటిసంవత్సరం మాదిరిగానే ప్రభుత్వం ఈ యేడు కూడా ఈ తాలూకాకు సహాయపడాలనీ ఆ ప్రకటనలో వున్నది రాయలసీమ కరువునివారణ సంఘాధ్యక్షులు శ్రీ కళా వెంకటరావుగారు ఈ తాలూకాలో ఒకపారి పర్యటించి పరిస్థితులను స్వయంగా పరిశీలించి, తన సహాయం చెయ్యాలనికూడా శ్రీ సుబ్బారావుగారు తమ ప్రకటనలో అర్థిస్తున్నారు

కోవెలకుంట్ల తాలూకా ప్రజల కడగండ్లు

తాలూకా కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

కోవెలకుంట్ల, డిసెంబర్ 1 కోవెలకుంట్ల తాలూకాలో క్రిందటి 8 సం॥ నుంచి పశికాలంలో వర్షాలు పడనందువల్ల పంటలు పూర్తిగా పోయి ప్రజలు చాలా అవస్థలుపడుతున్నారు. కనుక ఇప్పుడమలులోనున్న జోనల్ పద్ధతిని పడలించి, ఇతర ప్రాంతాలనుండి ధాన్యం తెప్పించుకునే వీలు కలిపించాలనీ, విరివిగా చౌకడిపోలను నెలకొల్పాలనీ, కోవెలకుంట్ల తాలూకా కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ జి వాగిరెడ్డిగారొక ప్రకటన చేస్తున్నారు కరవుపనుల ద్వారా బీదలకు వృత్తులు కల్పించాలనీ, శిస్తు రెమిషన్ ఇప్పించాలనీ, ఈప్రాంతాన్ని శాశ్వతంగా కరవు బాధలనుండి తప్పించడానికి నిద్దేశ్వరం, గండికోట ప్రాజెక్టులను వెంటనే నిర్మించాలనికూడా ఆ ప్రకటనలోవున్నది ఈవిపత్కర పరిస్థితులలో రాయలసీమ ప్రజలకు సహాయపడుతున్న గౌతమీ జీవకారుణ్య సమాజంవారికీ, రామకృష్ణ మిషన్ వారికి భూరిసాయాలొలిచ్చిన దాతలకు శ్రీవాగిరెడ్డిగారు తమ అభినందనలు తెలియచేస్తున్నారు స్వ వి

ఆత్మకూరు తాలూకా కరువు ప్రమాదం

మితిమీరిపోతున్నదని వివరణ

నెల్లూరు, డిసెంబరు 2: నెల్లూరు జిల్లాలో పాగయ్యే మొత్తం 18 లక్షల ఎకరాల భూమిలో పక్కి ఆత్మకూరు తాలూకాలోనే 8 లక్షల ఎకరాలు పాగవుతున్నవి ఈయేడు పశ్చిమలంలో వర్షాలు పడనందువల్ల ఆ 8 లక్షల ఎకరాల్లో ఏ కొన్ని వేల ఎకరాలో తప్ప మిగతా భూమి అంతా ఎండిపోయింది ఒక్క అనంతసాగరం చెరువు మినహా మిగతా చెరువులన్నీ కూడా ఎండిపోయి పశువులకు గడ్డికూడా కరువయింది ప్రజలకు తిండిగింజలు పొత్తిగా లభించడంలేదు కొన్ని గ్రామాలలో ఈఖాము పరిస్థితులవల్ల ధాన్యం దోపిడీలు జరిగినట్లు తెలుస్తున్నది ఈతాలూకా పరిస్థితులనుగురించి తెలియజేసి పత్యేకం తగు చర్యలు తీసుకోవాలని మద్రాసు శాసనసభ్యులు శ్రీ జి పి కొండయ్యగారు ఈ రోజున నెల్లూరు జిల్లాకలెక్టరుగారిని సందర్శించి చెప్పారు ఇటీవల కురిసిన వానలు ఏ విధంగానూ ఉపయోగపడేదు ఆ వానలు కురిసినవన్నా పాటతో ప్రభుత్వం తాలూకాకు సహాయం చేసే విషయం నిర్ణయం చెయ్యరాదని ప్రజలు ఆశిస్తున్నారు

ఈ జిల్లాలోని కరువు డిపోలలో వారం పర్యంతం బియ్యం లేకపోవడంచేత ప్రజలు చాలా బాధ పడ్డారు ఎలాయితేనేం ఇప్పుడు అచటకి డిపోలలోకి బియ్యం వచ్చినవి కాని, వటి ధరలుమాత్రం చాలా పెరిగినట్లు తెలుస్తున్నది (స్వ వి)

విశాఖజిల్లాలో ఖామపరిస్థితులు

శ్రీ గంట్లా సూర్యనారాయణయం యల్ ఏ ఇల్లా వ్రాస్తున్నారు "విశాఖపట్నంజిల్లా విజయనగరం, శ్రీకాకుళరోడ్డుపోట, భీమునిపట్నం తాలూకాల్లో వర్షములులేక రాయలసీమకుమించిన కరువులో రైతులు కూలీలు బాధలుపడుతున్నారు. ఈ తాలూకాల్లో వెర్వలు 1931 తుపానుకు కొట్టుకొనిపోయి పెట్టవేసిపోయాయి రైతులు ఎన్నిసార్లు అర్జీలు పంపుకున్నా మరమ్మతులు జరుగలేదు పంటలుపోయిన గ్రామాలకు శిస్తురిమిషన్ ఇస్తూ వెగ్యులు, గడ్డలన మరమ్మతుచేయాలని కోరుతున్నాం"

"వియాన్నా వారం" ప్రారంభోత్సవం సందర్భమున 4వ తేదీ సాయంత్రం 6 గంటలకు గోఖలేహాలువద్ద శ్రీయుతులు తరిమెల నాగిరెడ్డి, కె సుబ్రహ్మణ్యం, టి ఎస్ రామానుజం, ఎస్ బి ఆదిత్యన్ ప్రభృతులు ఉపన్యసిస్తారు.

శాసనసభలో ఉపన్యాసాలను తర్జుమా చేయడానికి ఏర్పాట్లు

అనధికారతీర్మానాలపై అసెంబ్లీచర్చ

మదరాసు, డిసెంబర్ 4 శాసనసభలో ఉపన్యాసాలను తర్జుమా చెయుటకు దుబాషీలను నియమించ గోరుతూవున్న అనధికార తీర్మానమును అసెంబ్లీ చర్చించింది

ఇవ్వాళ అసెంబ్లీ 3 గంటలకు సమావేశమైనప్పుడు అధికార కార్యక్రమము జరిగింది

ప్రశ్నోత్తరము లవగానే సి వి కె రావుగారు "శాసనసభలో జరిగే ఉపన్యాసాలను తర్జుమా తెలిసి తెలియని వారికి తెలియు జెప్పుటకు అనువాదకులను నియమించాలని" కోరుతూ తమ పేరనున్న తీర్మానమును ప్రతిపాదించారు

"ఈ సభలో నాలుగు భాషా ప్రాంతముల వారున్నారు మాతృభాషలో మాట్లాడుటకు రాజ్యాంగం అధికారం ఇచ్చింది ఒకరి ఉపన్యాసమును మరొకరు అర్థం చేసుకొనే అవకాశం లేకుండా ఉంది కాని ప్రభుత్వము ఈ అవసరాన్ని జ్ఞాపితము సరించకుండా వుంది ఇంగ్లీషు రానివారికి సభలో స్థానం లేనట్లు కనిపిస్తున్నది అనువాదము కావాలంటే అది ఒక ఎత్తు గడగ ప్రభుత్వము భావిస్తున్నది ఈ దురభిప్రాయమును వదులుకొని అనువాదకులను నియమించాలని కోరుతున్నాను" అని సి వి కె రావు అన్నారు

శ్రీ వాలిలాల గోపాల కృష్ణయ్యగారు తీర్మానమును బలపరిచారు

"అనువాదకులను వెంటనే నియమించాలని" శ్రీ యల్లమందారెడ్డిగారు సవరణ ప్రతిపాదించారు

మంత్రులకు, స్పీకరుకుకూడా పశ్చిమ ప్రాంతీయభాషల్లో మాట్లాడినప్పుడు అర్థము కాకుండావుందని కనక వెంటనే అనువాదకులను నియమించుట అవసరమని అన్నారు

శ్రీ వి శ్రీకృష్ణ తీర్మానమును బలపర్చారు

శ్రీ డి సీతారామయ్యగారు తీర్మానము చివర "ప్రశ్నలు, సమాధానాలు బిల్లులను తెలుగు, అరవం మళయాళములో సభ్యులకు అందజేయాలని" చేర్చాలని సవరణ ప్రతిపాదించారు

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు "శాసనసభా కార్యక్రమము రాష్ట్రంలోని నాలుగు భాషలలో అనగా తెలుగు, తమిళము, మళయాళం, కన్నడములో జరగాలని" చేరుస్తూ సవరణ ప్రతిపాదించారు

"ప్రభుత్వ వ్యవహారము, శాసనసభా కార్యక్రమము మాతృభాషలో జరగాలని కాంగ్రెసు అంగీకరించిన సిద్ధాంతమే ప్రస్తుతపు సభలో ఒకరి నొకరు అర్థం చేసుకొనుటకు అనువాదకులను నియమించుట అవసరం ఇది పార్టీ ప్రశ్నకాదు ప్రజలు కోరినందున కమ్యూనిస్టుసభ్యులు తెలుగులో మాట్లాడుతున్నారు ముఖ్య మంత్రి చేసే ముఖ్య ప్రకటనలను అన్నిభాషలలో తర్జుమాచేయుట అవసరం ప్రభుత్వ నివేదికలను ప్రాంతీయభాషల్లో ప్రకటించినప్పుడే ప్రయోజనం వుంటుంది తెలుగులో వేసిన ప్రశ్నలకు మంత్రులు తెలుగులోనే సమాధానం ఇవ్వాలి అందుకోసం తమిళమంత్రులు తెలుగుమంత్రుల సహాయం పొందవచ్చును అయితే సభ్యులు చెప్పే విషయాలను విశాలపే అదుర్దా మంత్రులకువున్నట్లు కనబడదని శ్రీ వెంకటేశ్వర్లు అన్నారు

శ్రీ ఆర్ శిద్దన్నగౌడ చర్చను ముగించాలని ప్రతిపాదించారు.

సవరణలు ప్రతిపాదించబడిన తరువాత ఈ ప్రతిపాదనకు వీలులేదని డిప్యూటీ స్పీకరు అన్నారు

శ్రీ టి పి రాయణ పంచయార్ తీర్మానమును బలపర్చారు

శ్రీ యం లక్ష్మణస్వామి నివేదికలను, ఇతరప్రభుత్వ కాగితాలను ప్రాంతీయభాషలు నాల్గింటిలో సభ్యులకు అందజేయాలని సవరణ ప్రతిపాదించారు

శ్రీ పి రామమూర్తి వి, ఆర్ కృష్ణఅయ్యర్ తీర్మానమును బలపర్చారు శ్రీ టి అనంతపాయ్ (ఉడిపి కాంగ్రెసు) వ్యతిరేకించారు

శ్రీ గారు లచ్చన్న (కృషికార్ లోక్) - ఈ తీర్మానమును హృదయపూర్వకంగ బలపరుస్తున్నాను ప్రజాస్వామ్యం వర్ధిల్లుటకు శాసనసభా కార్యక్రమము ప్రజాప్రతినిధులందరికీ అర్థంకావాలంటే అన్నిభాషలలో మాట్లాడుటకు అవకాశమువుండాలి ఆంధ్రరాష్ట్రసమస్యకు ఈ తీర్మానమునకు ఎల్లాంటి సంబంధములేదు ఇక్కడ అన్నిభాషలలో ఇంగ్లీషులో నివారన్నారు సభా కార్యక్రమము సభ్యులకు తెలియని భాషలలో కార్యక్రమం నడపటం హాస్యాస్పదం పలుభాషలున్న సభలు అనువాదకులను నియమించుటం అత్యంత అవసరం అంతర్జాతీయ సభలలో అనువాదములకు ఏర్పాట్లున్నాయి అదనపు ఖర్చు అయినా కాలతీతము అవుతుందనే మాట సబబుకాదు అదనపు ఖర్చు సబబైన ఖర్చు ఈ తీర్మానము ప్రజాస్వామిక ప్రాథమిక సూత్రానికి సంబంధించింది కనుక ప్రభుత్వాన్ని తీర్మానమును అంగీకరించ గోరుతున్నాను శాసనసభా కార్యక్రమాన్ని, ప్రశ్నలనుకూడ వివిధ భాషలలో ప్రచురించాలనే సవరణను కూడా ఎలపరుస్తున్నాను.

శ్రీ కడతిరమాన్ (కాంగ్రెసు) తీర్మానమును వ్యతిరేకించారు.

శ్రీ కె వినాయకం (ప్రజాపార్టీ) తీర్మానమును బలపరుస్తూ పరిపాలన, కార్యక్రమముఇంగ్లీషులో నేసమర్థంగా జరుగుతుందనీ అయితే సభ్యులకుక్కలకు భంగం లేకుండా అనువాదము ఏర్పాటు చేయాలన్నారు

శ్రీ తరిమెలనాగిరెడ్డి (కమ్యూనిస్టు) ఈ సమస్య ఎందుకు రావలసి వచ్చింది ఆలోచించాలి ఈతీర్మానము ఎందుకు వచ్చింది ఆలోచించాలి వయోజన ఓటింగ్ వచ్చిన తరువాత ఏర్పడిన నూతన పరిస్థితులనుబట్టి సభలో అనువాదము చాల అవసరము. ఇవ్వాళ మేము తెలుగులో మాట్లాడుతున్నామని అనువాదము కావాలనటం లేదు నేను మొదటి సమావేశంలోనే అనువాదము అవసరమని చెప్పియున్నాను మన భాషనుకూడా పాంప్రదాయానుగుణముగ మార్చుకోవాలి అప్పుడుగాని భాష అభివృద్ధికాదు కార్యక్రమము సుగమముగా జరిగి ఒకరినొకరు అర్థము చేసుకొనేందుకు ఈ మనవి చేస్తున్నాము భాషాప్రయుక్త రాష్ట్రములు ఏర్పడువరకైనా ఈ ఏర్పాటుచేయుట అవసరం అని ప్రభుత్వము అంగీకరిస్తుందని ఆశిస్తున్నామనీ అన్నారు

శ్రీ కె మాల కొండయ్యగారు "ఇక్కడ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఇక్కడకు వచ్చాము అయితే ఒకరు మాట్లాడేది ఇంకొకరికి తెలియకుండా ఉన్నాము చెమిటివాడు ముందు శంఖు ఊదితే దాన్ని కొరకడం నీతరంగాదని అన్నాడట (నవ్వు) ఇక్కడ చాలామంది వ్యవహారం అవిధం ఇది విచ్చాసుపత్రి మాదిరిగా వుంది ఒకరు అరవం, ఒకరు తెనుగు, ఒకరు ఇంగ్లీషులో మాట్లాడతారు ఒకరి సంగతి మరొకరికి తెలియదు నేచెప్పేది ఆచార్లుగారికి, సుబ్రహ్మణ్యంగారికి తెలియదు వారు చెప్పేది నాకు తెలియదు అసెంబ్లీలో వున్న మంత్రులు తెనుగు మరచిపోయారు. రంగారెడ్డిగారు ఎం వి కృష్ణరావుగారు తెనుగుకాదా, లేక మరచిపోయారో నాకు తెలియదు ఆచార్లుగారు అరవంలోనే అరవ సభ్యులకు చెబుతున్నారు అయితే తెనుగు మంత్రులు తెనుగు ప్రశ్నలకైనా కనీసం తెనుగులో చెప్పరుగా! చెప్పకపోవడం తెనుగు ప్రజలయెడ వారికి గౌరవం లేదనీ, నిరాదరిస్తున్నారనీ తెలుస్తుంది ఇక్కడకు వచ్చినవారు లండను నుంచో, ఇంకెక్కడనుంచో ఊడిపడలేదు ప్రతిభాష వారికి ప్రజలకు సంబంధించిన సమస్యలు అర్థమయ్యే ఏర్పాటు చెయ్యాలి"

శ్రీ మణలి కందస్వామి "ఏ విధంగా చూచినా ఈ సభలో వివిధ భాషలు ఉన్నంతవరకూ కొంత ద్రవ్య ఖర్చు అయినా ఆయా భాషల్లో సభ్యులకు తెలిసే అనువాదాలు ఏర్పాటు చెయ్యాలి"

శ్రీ వై వి కృష్ణరావు "నేను తీర్మానాన్ని బలపరుస్తున్నాను భాషా రాష్ట్ర సిద్ధాంతం అందుకు కారణం గాదు ఒక్కడ నాలుగు భాషలవారు మూవున్నాము అయితే సభి అయిదవ భాషఅయిన ఇంగ్లీషులో జరుగుతుంది ఇక్కడ జరిగేకథ విచిత్రంగా వుంది ఒకనాడు స్పీకరు ఒక సభ్యుడు అడిగే ప్రశ్న తెలియదన్నారు ముఖ్యమంత్రి తెనుగులో అడిగే ప్రశ్నలకు 'నోటీసు' అని సమాధానాలు మంత్రులచేత ఇప్పించి ప్రతీకార చర్చ అన్నారు నిశాఖపట్నం జిల్లాలో ఖామం వల్ల పెద్ద దెబ్బ తగలకుండా ఏమి చర్య తీసుకుంటుంది అని ఒక గౌరవసభ్యుడు అడిగా రెవెన్యూమంత్రి గౌరవసభ్యుడు ఎవరో కొట్టారంటున్నారు నాకు దాని సంగతి తెలియదు" అని సమాధానమివ్వగా సభివారు ఘోల్లున నవ్వారు మన సభిచందం ఇంతి కోభాయమానంగా ఉంది ఇది ఒకమూగ, గ్రుడ్డిబడిగా ఉంది సభ్యుల ప్రయాణ వసతి బత్తా లక్రింద ఇంతి ఖర్చు చేస్తూ వారికి విషయ పరిజ్ఞానం కోసం ఇంకొకొంతి ఖర్చుల చెయ్యడం ఎన్నటికీ వృథాగాదని విన్నవిస్తున్నాను

పి జీవానందంగారు ఆంగ్లేయులు పోయినా ఆంగ్లభాషపై మన వ్యామోహం పోకపోవడం, ఆంగ్ల మాధ్యమ పుత్రులుగా మనం వ్యవహరించడం శోచనీయమన్నారు

శ్రీ డి జాగభూషణంగారు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా యీ తీర్మానంలో తెలిపిన తర్జుమాదార్లను ఏర్పాటు చేయటానికి ధనము ఎక్కువగా వ్యయపరచడం సాధ్యం కాకున్నందున యీ ఏర్పాటును అర్థికంగా మంచి రోజులు వచ్చేవరకూ వాయిదా వేయవచ్చునని తెలిపారు అట్టి సమయంలో ముఖ్యమంత్రి శ్రీ రాజాజీగారే ఆ ఏర్పాటును అమలు పరచటానికి ముందు రాగలరని చెప్పారు

శ్రీ గోవిందస్వామిగారు సభ్యులలో పలువురు ఆంగ్లభాష తెలియనివారున్నారు గావున వారలకు మాతృభాషలలో మాట్లాడి యితర భాషలవారి అభిప్రాయాలను తెలుసుకోటానికి యిట్టి ఏర్పాటు తప్పక చేయడం అవసరమన్నారు

శ్రీ బాడాల కృష్ణమూర్తిరావుగారు "ప్రతిపక్షం వారు ప్రతిపాదించిన తీర్మానాన్ని నేను కొన్ని ప్రత్యేక కారణాలవల్ల ఎదిరిస్తున్నాను అందరికీ మాతృభాషపైన ప్రేమ అభిమానం ఉండేవే ఉన్నది ఈ సభలోలో పలుభాషలలో మాట్లాడు సభ్యుల ప్రసంగాలను తర్జుమాలు చేయటానికి చాలా వ్యయం అవుతుంది అదీగాక చాలా సేపుకూడా అవుతుంది. నిజంగా ఆంగ్లములోనే మన వ్యవహారాలు జరపాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు అది సౌకర్యంగా అనుపరింప బడుచున్న భాష గనుక దానిని ఉపయోగిస్తున్నాము కొన్ని యేండ్లలో రాజ్యాంగ పట్టంప్రకారం హిందీ ప్రభుత్వ వ్యవహార భాష యగునుగాని యీ పలు భాషలు ఆ స్థానాన్ని వహింపజాలవు ఇప్పుడుఅసెంబ్లీలో పలు భాషలలో సభ్యులు ప్రశ్నలు వేస్తున్నారు ఆ భాష తనకు తెలియదని ప్రభుత్వ మంత్రులు నోటీసు కావాలని జవాబులు చెప్పడం జరుగుతున్నది దానివల్ల నిజంగా సభ్యులు తాము తెలుసుకోదలచిన విషయాలను ప్రభుత్వంవారి నుండి తెలుసుకోలేక పోతున్నారు. ఈ పరిస్థితి బాగాలేదని సూచిస్తున్నాను"

శ్రీ రామస్వామికండర్ తీర్మానం ఉద్దేశ్యములో తాను ఏకీభవిస్తున్నామ గాని ఓటుమాత్రం వ్యతిరేకంగా యివ్వాల్సి ఉంటుందని చెప్పారు

శ్రీ వైకుంఠబాలికగారు ఈ సభా చర్చల అంతిర్యం పన్ను చెల్లించేవారికి తక్కువ ఖర్చుతో వ్యవహారం నడపడమే అందుకు ఇప్పటి మాదిరిగానే జరిపించాలి"

శ్రీ కోడుగంటి గోవిందరావు "కరువు ఉంది గాబట్టి మాతృభాష మీద ప్రేమ ఉన్నా ఈఖర్చు వద్దని ఒక గౌరవ సభ్యుడు అన్నారు ఈ పందిరంచాలో మనసభా కార్యకలాపాలను సూర్యి భూపతి రాజుల లక్ష్మీనరసరాజా గార్లు జ్ఞాపిన పద్యాలను ఉదహరిస్తున్నాను

1 ప్రశ్న వేసినవాటికి బదులురాదు బదులు చెప్పినవాటికి భాషరాదు ముదుగోడునువినరు తమంత్రు లిచట ఇంటి దగ్గరవాళ్లకు ఏమి తెలుతు, భాష తెలియని మూలోంట్లు బాధపడుచు మాతృభాషలో మాట్లాడమని మంత్రి నడుగ ఆంగ్లమందున చెప్పుమని ఆగ్రహించు నేమి గొప్పయు వారికిని ఎరుకపడదు

శ్రీ పోమయాజులు (తిరువేల్వేలి) నిన్నటివరకు ఆంగ్లభాషలో మాటలాడినవారు ఇవాళ 'సోదరులారా' అని మాటలాడుతూ ఉంటే చెవికోసి కర్ణకఠోరంగా ఉంది ఆంధ్రరాష్ట్రం వచ్చినప్పుడు ఆంధ్రంలోను, రాష్ట్రం వచ్చాక తమిళంలోను మాట్లాడితే అందంగా ఉంటుంది భాషాప్రాంతంవాటి నాల్గుభాషలవారు ఒకచోటకలసి మాట్లాడవలసి వచ్చినప్పుడు వా భాషలో మాట్లాడు తానవటం సంకుచితత్వం అవాలి"

ఎం ఎ ముత్తయ్యచెట్టిగారు ఒక వాక్యం అరవంలోమాట్లాడి ఇతరులకు తెలియడానికి ఇంగ్లీషులో మాట్లాడుతూ భాషారాష్ట్రాలు రావడం విషయంలో సందేహంలేదుగాని దానికి సమయం ఉన్నదన్నారు. ఆంధ్రరాష్ట్రంవస్తే కమ్యూనిస్టులు వస్తారని ప్రకోపం, విశ్వాసాధం, గోపాలరెడ్డి గారలు వంటివారు తలంచడం అన్యాయము వచ్చినా ఫరవాలేదు రాష్ట్రం రాకుండా ఉండటానికి మద్రాసు రావాలని కుట్ర చేస్తున్నారు

ఒకరు: కుట్ర అనవచ్చునా!

శ్రీ ముత్తయ్యచెట్టి కుట్రఅనేది కలసి పనిచేయ్యడానికి వ్యవహరించడమని ఆంధ్రరాష్ట్రంవస్తే ఈ చిక్కు పూర్తిగా విడిపోతుంది మద్రాసు వదులుకుంటే ఆంధ్ర రాష్ట్రం సులభంగా వస్తుంది"

శ్రీ విశ్వనాధం నూపై గౌరవసభ్యుడుచేసిన ఆరోపణ నిరాధారమైనది

కమ్యూనిస్టులు రాకుండా ఉండటానికి నేను కుట్రచేస్తున్నానన్నారు ముత్తయ్య చెట్టివంటి అనుభవజ్ఞుడు, పార్లమెంటరీ సంప్రదాయాలు తెలిసినవారు అట్టివిధంగా మాట్లాడుతారని నేను అనుకోరాదు

దర్శి లక్ష్మయ్యగారు సభలో జరిగేది గౌరవసభ్యులకు తెలియడం అవసరమనీ, అందుకు ఈ తీర్మానాన్ని అమలు చెయ్యడం విధిఅనీ అన్నారు

స్వామి సహజానందంగారు తీర్మానాన్ని బలపరచడం అందరిసభ్యుల విధిఅని ప్రతిపక్షసభ్యుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు

శ్రీ ముళ్ళపూడి వీరభద్రంగారు "తెలియని భాషలలో మాట్లాడే ప్రసంగాలను తర్జుమాచేసి తెలపాలనే కోరిక మాత్రమే ఈ తీర్మానంలో ఉందన్నారు దీనికి రాజకీయాలతో సంబంధంలేదు సభలో జరగబోయేదికి ఆంగ్లభాష తెలియదు గావున ఒకరిమాట ఒకరికి తెలియటానికే ఈ యేర్పాటు కోరుతున్నాము యీ చిక్కుభాష రాష్ట్రాలు ముఖ్యంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడితే తీరిపోతుందని శ్రీ ముత్తయ్య చెట్టియార్ గారు చెప్పారు భాషా రాష్ట్రాలు ఎప్పుడు యేర్పడువనే విషయంతో మనకేమి పుడు నిమిత్తంలేదు ప్రస్తుతం ఈ సభలోగల భాషాచిక్కులను తర్జుమాలను చేసిపెట్టే పద్ధతి అవలంబించి తీరాలని కోరారు

శ్రీ టి కుణ్ణుగం పత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణం కోసరం రాజాజీ కృషీ చేయాలన్నారు

సభ మరుసాడు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదాపడింది

తెనుగు మంత్రులు తెనుగులో సమాధానాలు

మద్రాసు, డిసెంబరు 4 ఇంతవరకు తెనుగు ప్రశ్నలకుగూడా ఇంగ్లీషులో సమాధానాలు చెపుతూ వచ్చిన విద్యామంత్రి డా॥ మల్లవరపు కృష్ణారావుగారు హరిజనులకు సంబంధించిన గుంటూరు బాపయ్యగారి ఉపప్రశ్నకు తెనుగులోనే సమాధానం కొప్పడం ఇవాళటి విశేషం విద్యామంత్రి పంతీ వయ్యగారు చాలా తెనుగులో వేసిన ప్రశ్నలకు తెనుగులోనే చెప్పారు

చంద్రగిరి మంత్రసాని మానభంగం కేసు

విచారణ మళ్లీ వాయిదా

చిత్తూరు, డిసెం 2 చంద్రగిరి మంత్రసాని పరస్వతమ్మను మానభంగం చేయుటకు ప్రయత్నించారని నేరారోపణచేసి, ఐ పి సి 366,354 సెక్షన్లక్రింద పోలీసువారు చిత్తూరు నెల్లూరు జిల్లా మేజిస్ట్రేటు గారి కోర్టులో దాఖలు చేసిన కేసు యీవేళ విచారణకు వచ్చినది ఫిర్యాది పరస్వతమ్మ తానిటివలే ప్రవేశించితినని, పసిబిడ్డతో కోర్టుకు రాగలస్థితి లోలేనని విచారణ వాయిదా వేయవలెనని కోర్టువారికి ఉత్తరము వ్రాసినది ఉభయపక్షములు వకీళ్లు సలహాపై, కేసు విచారణ, యీనెల 22, 23, 24 తేదీల్లో విచారించుటకు వాయిదా వేశారు (స్వ వి)

రేడియో

ఆదివారం, డిశంబర్ 7 వ తేదీ

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 మద్రాసు (ఎ) వరె 7-30 మద్రాసు (ఎ) వరె 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 1 మద్రాసు వరె 1-30 మద్రాసు (ఎ) వరె 1-40 హిందీలో వార్తలు 1 50 తెలుగున వార్తలు 4 బొమ్మరిల్లు

సా॥ 5-30 భాగవతుల కనకదుర్గాంబ 5-50 జి కె సుబ్రహ్మణ్యం(గాత్రం) 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం 6-15 గీతావళి ఐ యస్ రాఘవరావు 6-30 గ్రామస్థుల కార్యక్రమం కుశల వజనవం (విధినాటకం) 7 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం (కుశలవ జనవం రెండవ భాగం) 7-15 విను విధి విశేష కార్యక్రమం బారిస్టర్ పార్వతీశం జ్ఞాపకాలు పాత్రశాల చదువు (రూపకం) రచన మొక్కపాటి వరసిహశాస్త్రి ప్రకృతి విజృంభణము (సంగీతచిత్రము) మూలనున్న ముసలమ్మ (రూపకం) రచన కవిశొండల

ప్రకటన

మద్రాసు స్టేట్ కమ్యూనిటీ ప్రాజెక్టు స్కీముక్రింద అరు చీఫ్ సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల ఉద్యోగములకు, ముప్పదిఆరు సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల ఉద్యోగములకు 1952 డిసెంబరు 15-వ తేదీవరకు దరఖాస్తులు కోరడమైనది. ఈ ఉద్యోగములకు కాంట్రాక్టు పద్ధతిమీద వైదూడు సంవత్సరములవరకు గాని స్కీము మున్న తిరవరకుగాని ఏదిముందైన అంతవరకు ఉండగలవు. స్త్రీలుకూడా ఈ ఉద్యోగములకు అర్హులు. తగినవారు లభ్యమగుచో, పదునెనిమిది ఉద్యోగములు స్త్రీలకు ఇవ్వబడును. గవర్నమెంటు సర్వీసులో ఉన్నవారు కూడ కావలసిన యోగ్యతలు కలిగినచో, దరఖాస్తుచేయ వచ్చును.

యోగ్యతలు:

1) చీఫ్ సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లు Chief Social Education Organisers: సోషల్ వర్క్ లేక ఎకనమిక్సు మరియు/లేక సోషియాలజీలో విశ్వవిద్యాలయపు డిగ్రీ పొంది పాంక్షిక సేవ (సోషల్ వర్క్)లో అనుభవము కలిగి యుండవలెను. ప్రత్యేకమైన కేసులలో సడలింపవచ్చును.

2) సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లు, కనీసము యస్ యస్ యల్ సి పూర్తిచేసి కాలేజి చదువుకు అర్హతపొంది పాంక్షిక సేవలో కనీసము మూడు సంవత్సరముల అనుభవము కలిగియుండవలెను.

వయస్సు:

1—12—1952 తేదీనాడు 25 సంవత్సరముల వయసు నిండి యుండవలెను. అదే తేదీ (1-12-1952) న 42 సంవత్సరముల వయసు నిండి యుండకూడదు.

జీతము.

చీఫ్ సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లు (గజెటెడ్) రు 250-30/2-260-40/2-340
సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజరు (నాన్ గజెటెడ్) రు 85-5-125-10-175

పై తెల్పిన ఏ ఉద్యోగములకు గాని సెలెక్టుచేయబడిన ప్రభుత్వోద్యోగులు ఈ ప్రాంతి ఉద్యోగముల జీతపు స్కేళ్ళలో చేరి యుండెదరు నిబంధనలకు లోబడి తమ మాతృశాఖలో తమకు వచ్చుచుండిన జీతమును పొందుచుండెదరు. టి, టి, టి. యిడి, లేక యల్ టి యోగ్యతలు గలిగి సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల ఉద్యోగములకు సెలెక్టు కాబడిన అభ్యర్థులు సెలవరి కనీసము రు. 100/-ల మీద ప్రారంభింపజాడెదరు.

అభ్యర్థులు స్వల్ప వ్యవధి నోటీసు మీద మద్రాసులోని సెలెక్షను కమిటీ ఎదుట తమ స్వంతఖర్చులమీద హాజరు కావలెను. ప్రిలిమినరీ ఇంటర్ వ్యూలో చీఫ్ సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లు 6 గురిని, సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లకు 54 గురు అభ్యర్థులును సెలెక్టు చేయబడెదరు. సెలెక్షనుకు పూర్వపు శిక్షణ పరీక్ష ఒకటి 8 దినములపాటు చీఫ్ సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లకు పంజాబులోని నిలోఖిరి వద్దను, సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లకు ఎథర్ జిల్లాలోని కల్లుపట్టి వద్దను జరుపబడును. చీఫ్ సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల ఉద్యోగములకు సెలెక్టు కాబడిన 9 మంది అభ్యర్థులకు నిలోఖిరికి రాను, పోను ప్రయాణపు ఖర్చు దిగువచూపించిన రీతిని ఇవ్వబడును.

ప్రభుత్వోద్యోగులు - వారు చెందియున్న గ్రేడు నిమపరించి టి ఎ.

ప్రభుత్వోద్యోగులు కానివారు- రు. 30, రు. 20 ఇంటర్ క్లాస్ ఛార్జీ.

సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్ల ఉద్యోగములకు సెలెక్టు చేయబడిన వారు సెలెక్షనుకు పూర్వపు శిక్షణ పరీక్షకు ఖర్చులన్నియూ తామే భరించవలెను. ఈ పరీక్షల తరువాత 6 మంది చీఫ్ సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లును, 36 మంది సోషల్ ఎడ్యుకేషన్ ఆర్గనైజర్లను ఫైనల్ గా సెలెక్టు చేయబడెదరు. వీరు ఫైనల్ సెలెక్షను తరువాత కమ్యూనిటీ ప్రాజెక్టు అడ్మిని స్ట్రేషన్ వారిచే పనిచేయబడు ఒక చిన్న ప్రత్యేక శిక్షణ కోర్సు పొందవలసియుందురు. సెలెక్షనుకు పూర్వపు పరీక్షకు కూడ స్వల్ప వ్యవధిలో జరుపబడును.

దరఖాస్తులు నిర్ణీత ఫారములో

he Accounts and Special Officer (Community Projects), Public (C P) Department, Fort St, George, Madras-9" అను అడ్రసుకు పంపవలెను. ప్రతి ఉద్యోగమునకు వేరుగా ఉన్న దరఖాస్తు ఫారములను ఉపయోగించవలెను. ప్రభుత్వోద్యోగులు తమ దరఖాస్తులను సక్రమ మార్గమున పంపవలెను. కాని అలస్యము కాకుండుటకు గాను అడ్వాన్సు కాపీలు పంపవచ్చును.

దరఖాస్తు ఫారములు "The Accounts and Special Officer (Community Projects), వద్దనుండి లిఖితపూర్వకముగ కోరి పొందవచ్చును. దరఖాస్తు ఫారము పొందగోరువారు తమ ఉత్తరముతో పాటు తమ అడ్రసు వ్రాసి చాలినంత స్టాంపులు అంటించిన కనీసము 9" × 4" ల సైజు గల కవరును చేర్చి పంపవలెను. అట్టి కవరు పంపబడిన వారి ఉత్తరములు గమనింపబడవు.

కామన్వెల్తు రాజ్యాల ప్రత్యేక సదుపాయాలు

విస్తృతి విషయమై లండన్ సమావేశంలో భేదాభిప్రాయం

లండన్, డిసెంబరు 8 కామన్వెల్తు రాజ్యాలకు పర్తరం విషయంలోగల ప్రత్యేక సదుపాయాలను విస్తృతం చేయాలని ప్రతిపాదన చేసు కామన్ వెల్తు ఆర్థిక సమావేశంలో వచ్చింది. దీనిపై ప్రతినిధులకు ఏకాభిప్రాయం కుదరలేదు. మూడు జేజాలు మాత్రమే ప్రతిపాదనకు సిద్ధాంతాన్ని బలపరచినట్లున్నా, మిగతా 6 దేశాలు అంత ఉత్సాహం కనబరచినట్లున్నా తెలిసింది. చేటి సమావేశానంతరం అధికారికంగా ఏమీ తెలియజేయలేదు. కాని ఈ ప్రత్యేక సదుపాయాల విషయాన్ని యాపత్తునూ ఇంకా పరిశీలించవలసిందని ఉద్యోగులను కోరడమైనదని మూలాలుగా విశ్వసనీయులైన వర్గాల ద్వారా తెలిసింది.

కామన్వెల్తురాజ్యం ఏదైనా ఈ ప్రత్యేక సదుపాయాల విస్తరణను కోరబట్టయితే, వ్యాపార సంకాలపై సాధారణ ఒడంబడిక చేసుకొన్న రాజ్యాలకూటమి తమ నిబంధనలను సడలించడానికి సమ్మతించాలి. ఈ కూటమి 1946లో మాంచాలో నెలకొల్పబడ్డది. ప్రపంచ సుంకాలచేటను కుదించుపరచే ఉద్దేశంతో 30 దేశాలు ఇందులో చేరాయి. వీటిలో కామన్వెల్తు రాజ్యాలుకూడా వున్నాయి.

కామన్వెల్తు ప్రధానులు నేడు కూడా పెట్టుబడి, ముడిపదార్థాలు, తయారు చేయబడిన వస్తువుల సమస్యలు గురించి చర్చిస్తున్నారు. కామన్వెల్తు సీనియర్ ఉద్యోగులు వ్యాపారం, పైకం చెల్లింపులు సంబంధించిన వ్యవహారాన్ని పరిశీలిస్తున్నారు.

అమెరికా సహాయం కోల్పోతామేమోనని భయంతో స్వతంత్రమైన విధానం ఏర్పరచుకోవడానికి జంకట్టలయితే కామన్వెల్తు సమావేశం ఒక కొప్పపారపాటు చేసినదౌతుందని ఎల్ ఎస్ అమెరికా (జనరల్ ఇండియా కార్యదర్శి) నేడు ఒక సభలో అన్నాడు. అమెరికాసహాయం ఎట్లాగూ లాదని ఆయ నన్నాడు.

టాంగనీకాలో బ్రిటిష్ విధానం

ధర్మకర్తృత్వ సంఘ చర్చ

ఐక్యరాజ్య కార్యాలయం, డిసెంబరు 8: టాంగనికాలో బ్రిటిష్ ప్రభుత్వం మేరుకొండజాతివారి వద్ద నుంచి వ్యాధీపడరుచున్న 78 చేల ఎకరాల భూమిని వారికి వాపసు ఇవ్వాలనీ, కొండజాతివారి భూమిని యూరోపియన్లకు పంచిపెట్టడం అనే విధానాన్ని బ్రిటన్ విరమించుకోవాలనీ, కోరుతూ, పాకిస్తాన్ మొదలుగాగల రాజ్యాలు ఎనిమిది, ఐక్యరాజ్య సమితి ధర్మకర్తృత్వ సంఘంలో నిన్నను ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాయి. వ్యవసాయ నిర్వహణలో కొండజాతివారికి శిక్షణ యిప్పించాలనీ, ఐక్యరాజ్య సమితి సాంకేతిక సలహా సహాయాలు వారికి లభ్యపడేట్టు చూడాలనీ, తీర్మానంలో మార్పు చేయడమైంది. వచ్చే వేసవిలో ధర్మకర్తృత్వ మండలికి బ్రిటన్ తాను అప్పటికి ఈ తీర్మానాన్ని ఎంతవరకు అమలు జరిపింది వివరిస్తూ, ఒక నివేదికను సమర్పించాలనికూడా నిర్ధేశించబడింది.

బ్రిటిష్ ప్రతినిధి సర్ ఆలన్ బర్న్స్ ఈ తీర్మానం తమమీద కార్పణ్యంతో ప్రవేశ పెట్టబడిందని విమర్శించారు.

పాకిస్తాన్ ప్రభృతిరాజ్యాలు ప్రతిపాదించిన ఈ తీర్మానాన్ని ధర్మకర్తృత్వ సంఘం 84 ఓటుతో ఆమోదించింది. తీర్మానానికి వ్యతిరేకంగా 15 దేశాలు ఓటుచేయాలి రాజ్యాలు తాటస్థ్యం వహించాయి.

కాంగ్రెస్ అధ్యక్షత

నెహ్రూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు త్వరలో ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 8 హైదరాబాదులో జరిగే కాంగ్రెసు మహాసభకు అధ్యక్షుడుగా జవహర్లాల్ నెహ్రూయే ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటింపబడుతుందని అధికారపూర్వకంగా తెలిసింది. ఈ ప్రకటన 11 వ పనివరకు తుంది. అధ్యక్షుపదవికి నామినేషన్లు పదిగడువు నేటితో తీరింది. కాంగ్రూ పేరు కాక, నిజలింగప్ప, లాల్ బహదూర్ శాస్త్రి గార్ల పేర్లుకూడా ప్రతిపాదింపబడినవి కాని, ఆ ఇరువురూ తాము ఉపసంహరించుకొన్నట్లు ఎ పి పి కాంగ్రెసుకార్యాలయానికి వ్రాశారు. జవహర్లాల్ నెహ్రూ కాంగ్రెసుఅధ్యక్షుడు కావడం ఇది అరవపారి.

ఫిలిం దర్శకత్వంలో శిక్షణ

భారతప్రభుత్వ ప్రణాళిక

కలకత్తా, డిసెంబరు 4 ఫిలిం దర్శకత్వం, ఛాయాగ్రహణాలలో ఆసక్తులైన విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు భారత ప్రభుత్వం ఒక ప్రణాళిక తయారుచేసినది. ఫిలింస్ డివిజన్ అధ్యక్షుడైన ఇవ్వబడే ఈ శిక్షణకాలం పరిమితి 6 మాసాలు. బి ఎ, బి ఎస్ సి మొదలైన పట్టాలు పొందినవారిని ఈశిక్షణ ఇవ్వడానికి ఎంచుతారు. ఇందు నిమిత్తం ఒక సెలెక్షన్ బోర్డును ఏర్పాటుచేస్తారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి కార్యదర్శి ఫ్రాంక్ కోబర్తరఫ్

అమెరికన్ సెనేట్ విచారణలకు నిరాకరించిన ఫలితం

వాషింగ్టన్, డిసెంబర్ 8 అంతర్జాతీయ ద్రవ్యనిధి కార్యదర్శి, ప్రముఖ ఆర్థిక వేత్త అయిన ఫ్రాంక్ కోబర్తరఫ్ పదవినుంచి తొలగించబడ్డారు. కమ్యూనిస్టు కార్యకలాపాలను గురించి విచారణ జరుపుతున్న అమెరికా సెనేట్ సభ్యుల ప్రశ్నలకు సమాధానం ఇవ్వనిరాకరించిన కారణంగా ఈ చర్య తీసుకొనబడ్డది.

"వెనక ఎప్పుడయినా కమ్యూనిస్టుగానీ, యుద్ధ కాలంలో గూఢచారిగా కానీ ఉన్నావా?" అని సెనేట్ విచారణసంఘ సభ్యులు కొన్ని ప్రశ్నించారు.

సమితి ఉద్యోగాలలో అమెరికాదేశద్రోహులు

ఫెడరల్ గ్రాండ్ జూరీ ప్రకటన

న్యూయార్కు, డిసెంబరు 3: దేశద్రోహులుగా పరిగణించబడ్డ అమెరికన్లు యెంతోమంది విశ్వరాజ్య సమితి ఉద్యోగాలలో చేరారని అమెరికా ఫెడరల్ కోరుకు చెందిన గ్రాండ్ జూరీవారు నేడు ప్రకటించారు.

జూరీలో నియమింపబడిన ఈజూరీ పదవీ విరమణచేస్తూ, విద్రోహ చర్యలనూ, గూఢచారిత్వాన్ని దర్యాప్తు చేసేందుకు మరొక గ్రాండ్ జూరీని నియమించాలని కోరారు. వారిప్రకటనలో యింకా యీ దిగువ అంశాలున్నాయి. యిప్పుడు సమితి ఉద్యోగాలలో ఉన్న ఈ బృందం అంతా ఇదివరలో అమెరికా ఫెడరల్ ప్రభుత్వ వివిధ శాఖలలో పనిచేసినవారే. వీరు ఒకశాఖనుంచి మరొకశాఖకు బదిలీ అవుతూ తుదకు సమితిలో ప్రధాన స్థానాలాక్రమించారు. ఇది ఏకో కాకతాళీయంగా జరిగిందికాదు. ఒక పద్ధతి ప్రకారం జరిగింది.

అమెరికా అటార్నీ జనరల్ జోసెఫ్ మెక్‌గ్రాథరీ నిన్న ప్రొఫెసర్ రోవెన్ లాటిమోర్‌ను గురించి గ్రాండ్ జూరీ దర్యాప్తు చేయాలనీ ఉత్తరువు చేశారు. అమెరికా విదేశాంగ శాఖ దూరప్రాచ్య వ్యవహారాలగురించి అడపా, తడపా లాటిమోర్‌తో సంప్రతిస్తూ, వుంటుంది. లాటిమోర్ సోవియట్ కుట్రకు తోడ్పడిన వ్యక్తి అని సెనేట్ కమిటీ ఆరోపించింది. లాటిమోర్ బాల్టిమోర్‌లోని జాన్‌హాప్కిన్స్ విశ్వవిద్యాలయంలో ఒక ప్రొఫెసరు. పసిఫిక్ రిలేషన్స్ ఇన్‌స్టిట్యూట్ అనే సంస్థ ట్రస్టీలలో ఒకరు. అమెరికా దూరప్రాచ్య విధానంపై కమ్యూనిస్టు ప్రభావం యేమయినా వున్నదా అనే దర్యాప్తులో ఈయనకూ, ఈ సంస్థకూ విశేష ప్రాముఖ్యం ఆపాదింపబడింది. లాటిమోర్ తనకు కమ్యూనిస్టులతో ఎట్టి సంబంధమూ లేదని అనేకసార్లు ప్రకటించారు.

ప్రభుత్వమే వ్యాపారాన్ని నిర్వహించే సమస్య

పరిస్థితులమార్పును పట్టి పునఃపరిశీలన అవసరం

న్యూఢిల్లీ డిసెంబరు 3 ప్రభుత్వం విదేశవ్యాపారాన్ని నిర్వహించే సమస్యపై ప్రత్యేక కమిటీచేసిన సూచనలను ప్రభుత్వం పరిశీలించింది అయితే దరిమిలా ఏర్పడ్డ పరిస్థితులవల్ల ముఖ్యంగా మార్కెట్ల తరుగుదల ఇండియా విదేశీవ్యాపారంలో అస్థిమిత పరిస్థితుల వల్ల అసమస్యను తిరిగి పరిశీలించవలసిన అవసరం ఏర్పడ్డది. అందుకోసం ఈ శాఖలకు చెందిన ఆధికారులతో దానిని పరిశీలించి సూచనలు చేయటానికి ఒక చిన్నకమిటీ నియమించబడ్డది అని వాణిజ్య, పరిశ్రమలమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి నేడు పార్లమెంటులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఇనుము, ఉక్కు, ఆహారధాన్యాలు, సూపర్ ఫాస్ఫేట్స్ మినహా తదితర ఎరువులలో ప్రభుత్వమే కొంతవరకు వ్యాపారాన్ని నిర్వహిస్తున్నది. దాని ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నవి అని ఆయన తెలియజేశారు.

కోకో కోలా దిగుమతి

1951-52 లో అమెరికా నుంచి కోకో కోలా ముడిపదార్థాలను దిగుమతి చేయటానికి 1,21,800 డాలర్లు ఖర్చు పెటబడ్డదని ఆయన ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు.

గాడ్లీల్ డాలర్ ప్రాంతపు ముడిపదార్థాలను ఉపయోగించే పరిశ్రమలను అనుమతించటం ప్రభుత్వ విధానమా?

టి టి కె: అది ఆయా పరిశ్రమలను పట్టి ఉంటుంది.

ప్రశ్న: కోకోకోలా అత్యవసర పదార్థమా, లేక విలాసానికి ఉపయోగపడేదా?

టి టి కె: దానిమీద అభిప్రాయాలు మారవచ్చు.

గాడ్లీల్: కోకోకోలా ఫాక్టరీస్థాపనలో పాటియాలా మహారాజుకు ఏమయినా సంబంధం ఉన్నదా?

టి టి కె: తెలియదు.

ఎగుమతి వ్యాపార సలహా సంఘం

పారిశ్రామికులకు వాణిజ్య శాఖ ఉపమంత్రి సలహా

న్యూఢిల్లీ, డిసెంబరు 4: వస్తువులను చౌకగా, వస్తువులను నాణ్యంగా తయారు చేయవలసిందని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ కర్మార్కర్ నేడు ఇచ్చట ఎగుమతి సలహా సంఘం సమావేశాన్ని ప్రారంభిస్తూ, దేశంలోని పారిశ్రామికుల కందరికీ విజ్ఞప్తిచేశారు.

అసలు విదేశీ వ్యాపారం పెరగడానికి ఈ రెండు విషయాలను ముఖ్యంగా గమనించి పాటించవలసి వుంటుందని మనం జాగ్యమైన వస్తువును, చౌకగా ఇచ్చివస్తేనే, ప్రపంచ వ్యాపారంలో పోటీని తట్టుకోగలమని ఆయన స్పష్టం చేశారు.

ప్రపంచ వ్యాపార ధోరణులను గురించి మాట్లాడుతూ, విక్రయ విధానాన్ని పూర్తిగా అంతర్జాతీయమై పోయినట్లు అయిన వ్యక్తం చేసారు. అందువల్ల పర్తరులు, తక్కువ లాభానికి ఎక్కువ పరుకును అమ్మడానికి ప్రయత్నం చేయవలసి వుంటుందని శ్రీ కర్మార్కర్ సూచించారు.

ఎగుమతి సుంకాలను తగ్గించడం, తగ్గించకపోవడం విషయాన్ని గూర్చి ఆయన ఈవిధంగా అన్నారు ప్రభుత్వం చాలా వస్తువులమీద ఈ సుంకాలను తగ్గించింది అయితే, కొన్ని సందర్భాలలో, దేశంలోని ధరలకు, విదేశాలలోని ధరలకు విశేష వ్యత్యాసం కన్పడుతోంది. అట్టి పట్టుల్లో మాత్రం ప్రభుత్వం ఈ ఎగుమతి సుంకాలను తగ్గించ దలచుటలేదు. వర్తకులు లాభాన్ని తగ్గించుకొని, వ్యాపారాన్ని పెంచుకోవాలి. అదీకాక దేశంనుంచి ఎగుమతి అయ్యే వస్తువుల్లో మూటికి తొంభయ్యింటిమీద పన్నులేవు. అందువల్ల ఎగుమతి వ్యాపారాన్ని విస్తరింపజేసే బాధ్యత అంతా వర్తకులమీద వుంది.

మిలిటరీ ఉద్యోగుల ప్రవర్తన

కౌన్సిలులో ప్రశ్నలు

న్యూఢిల్లీ, డిసెంబరు 3 సమ్మాన సభలలోను అక్కడి మిలిటరీ ఆఫీసర్లు ఎలా నడుచుకోవాలో నిర్దేశిస్తూ ఒక ప్రత్యేకమైన నిబంధనావళిని తయారు చేయించటం విషయమై ప్రభుత్వం పరిశీలన జరుపుతున్నట్లు, రక్షణశాఖ సహాయమంత్రి పతేశేవంద్ సేట్స్ కౌన్సిలులో ఈ ఉదయం వెల్లడి చేశారు. ప్రస్తుతం సివిల్ ఆఫీసర్లపై ఏ నియమాలైతే వర్తిస్తున్నయో అవే మిలిటరీ ఆఫీసర్లకున్ను అన్వర్తింపజేయబడుతున్నాయి.

జేవగిరికాల్ - లూనాలో ఇటీవల భారతి సర్వసేవాని గౌరవార్థం ఒక సమ్మానసభ ఏర్పాటు చేయబడింది. ఆ సందర్భంలో ఆ సభను ఏర్పాటు చేసిన వ్యక్తులు ఏవో అసెంబ్లీ ఉపన్యాసం చేసిన సంగతి ప్రభుత్వానికైనా తెలుసునా?

జవాబు - తెలియదు.

ప్రశ్న - విచారణ జరిపిస్తారా?

జవాబు - దాన్ని గురించి ఇప్పుడు విచారణ అనవసరం. అంతట ఎన్ జి రంగాగారు కల్పించుకొని సభ్యులు ఏవో ఆరోపణలు చేసినప్పుడు వాటిని గూర్చి విచారించటం ప్రభుత్వం ధర్మమనీ, ఇట్టి విపరీతపు సమాధానాలను సభ్యులు సహించజాలరనీ అన్నారు. ప్రత్యేక నిబంధనావళిని తయారు చేయటం విషయమై ప్రభుత్వం పరిశీలన జరుపుతున్నదని నేను ఇదివరకే చెప్పివున్నాను' అని దానికి సతీశ్ చంద్రగారు జవాబిచ్చారు.

హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షత

5 నామినేషన్ల దాఖలు

హైదరాబాదు, డిసెంబరు 8: హైదరాబాదు ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షతకు ఇవాళ 5 మంది నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్లు చేసుకొనే గడువు నేటితో ఆఖరు. ఈ నామినేషన్ల పరిశీలన రేపు రేపు తేదీన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఆఖరు గడువు 11 వ తేదీ. పోటీ ఉండేపక్షంలో అధ్యక్షుని యెన్నిక ఈ నెల 26 వ తేదీన జరుగుతుంది.

నామినేషను దాఖలు చేసినవారు వీరు: శ్రీ స్వామి రామానందతీర్థ (ప్రస్తుత అధ్యక్షులు), ఆచార్య మంత్రి కె వెంకటరంగా రెడ్డిగారు, ప్రదేశ కాంగ్రెసు మాజీ కార్యదర్శి జనార్దనరావు దేశాయిగారు, శ్రీ మల్లప్ప కోట్లూర్, బొమ్మకంటి సత్యనారాయణగారు.

గాడ్లీల్ వ్యాపారస్తులకే డాలర్లు దొరకనప్పుడు కోకోకోలా ఫాక్టరీకి డాలర్లెట్లా దొరికినవి?

టి టి కె: నాకు ఆశ్చర్యంగానే ఉన్నది.

వాయిదా వ్యాపారం

ప్రభుత్వ బిల్లుకు స్టేట్స్ కౌన్సిల్ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 3: రాష్ట్రసభవారు నేడు ఫార్వర్డ్ కాంట్రాక్టు (పరరణ)లబిల్లును, ఇండియన్ పవర్ ఆల్కహాల్ (పరరణ) బిల్లును ఆమోదించారు. వాణిజ్యమంత్రి శ్రీ డి పి కర్మకార్ ఈ బిల్లులను రెండింటిని ప్రవేశపెట్టారు.

ఇందులో ఆల్కహాల్ బిల్లునుగూర్చిజరిగిన చర్చలో సభ్యులు తమ పరిశీలనను పెంపొందించవలసిన అవసరాన్ని గూర్చి ప్రస్తావించారు. శ్రీ జి కె రెడ్డి, ఈ బిల్లును విమర్శిస్తూ పెట్రోలు వ్యాపారస్తులు, ఆల్కహాల్ పరిశ్రమను పెంగకుండా చేయడానికి అప్పుడే గూఢ ప్రచారాన్ని ప్రారంభించారని, అందువల్ల ప్రభుత్వం జాగ్రత్త తనిఖీ చిత్యవహరించవలసి వుంటుందని హెచ్చరించారు.

వాణిజ్యమంత్రి శ్రీ కర్మకార్ చర్చకు సమాధానమిస్తూ, ప్రభుత్వంవారికి ఈ పరిశ్రమనుగూర్చిన పంగతి సందర్భాలన్నీ తెలుసునని, ఈ పరిశ్రమను పెంపొందించడానికి వారు కాయకష్టులాపాటుపడగలరని సభవారికి హామీ ఇచ్చారు. ఆల్కహాల్ పరిశ్రమాభివృద్ధినిగూర్చి మాకెవ రకులు భయాన్ని పొందడం సహజం అని, వారిభయం కారణంగా ప్రభుత్వం జాతి అవసరాలకు అనువైన పరిశ్రమలను పెంపొందించేటంతగా ఘనంగా కోరుకుంటుందని వాణిజ్యమంత్రి స్పష్టం చేశారు.

ఈ పరిశ్రమ అభివృద్ధినిగూర్చి పరిశీలన జరపడానికి ఒక కమిటీని వేస్తే బాగుంటుందని శ్రీ ఎన్ జి రంగా సూచించారు. శ్రీ కర్మార్ ఈ బిల్లును కాశ్మీర్‌కు కూడా అనువర్తించేయడలముంచిదనిసూచించారు. శ్రీ రాజగోపాల్ వాయుడు, ఆర్ పి సిన, ఉపాధ్యాయ భాగాని, శ్రీ కిషన్‌చంద్ ప్రభృతులు ఈ చర్చలో పాల్గొన్నారు.

ఈ రెండు బిల్లులు పూర్తి అయిన అనంతరం వాణిజ్యమంత్రి శ్రీ కర్మకార్ పాదరసం ఎగుమతులమీద పన్నుకు ఆమోదించవలసిందిగా సభవారిని కోరుతూ ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు. 75 పౌనల సీసాకు 300 రూపాయల పన్ను విధించదగునని ఈతీర్మానం సూచిస్తున్నది. దీనినిగూర్చి చర్చ జరుగుతూ వుండగా సభ నేటికి ముగిసింది. రేపు తిరిగి చర్చ జరుగుతుంది.

మొదటిరోజు చర్చ

న్యూఢిల్లీ, డిశంబరు, 3 వాణిజ్యమంత్రి ఫార్వర్డ్ కాంట్రాక్ట్ బిల్లును గూర్చిన ద్వితీయ పఠనాన్ని స్టేట్ కౌన్సిల్ నేడు పూర్తిచేసింది. తృతీయ పఠనాన్ని ప్రారంభించిన అనంతరం సభ వాయిదాపడింది.

చర్చలో కమ్యూనిస్టులు, ప్రజా సోషలిస్టు ఈ బిల్లు తీవ్రంగా విమర్శించారు. ప్లానింగుకు, స్పెక్యులేషన్‌కు అత్తా కోడళ్ళ వరసగాబట్టి, ప్లానింగు కావాలనుకున్నప్పుడు స్పెక్యులేషన్‌ను మన్నించడం, సహించడం తగదని వీరు వాదించారు. ఈ బిల్లును అంగీకరించి, స్పెక్యులేటర్లను తలదొక్కనిస్తే, పంచవర్ష ప్రణాళిక అనుకున్న విధంగా ఎన్నడూ కొనసాగదని వీరి భావం.

చర్చకు సమాధానం ఇస్తూ, వాణిజ్యమంత్రి శ్రీ కర్మాకార్, స్పెక్యులేషన్ వ్యాపారం లో చెడు మార్గాలను సహించడం తప్పేనని, అంగీకరించారు గాని, ఈ బిల్లు ఆదోషాలను పరిహరించడానికి ఉద్దేశించబడినదే గనుక, సభవారు అంగీకరించవచ్చునన్నారు. స్పెక్యులేషన్‌లో అనేక దుష్టసంప్రదాయాలు బలిసి వున్నాయి. వాటిని పరిహరించడానికి ప్రభుత్వం తలపెట్టిన ప్రయత్నాలలో ఇది మొదటది. ఇటువంటి విషయాలలో ప్రభుత్వం కొంచెం నెమ్మదిగా నడవాలి. ఫార్వర్డు వ్యాపారాన్ని నియతం చేయడం మూలంగా ధరలుగూడా నియతం అయ్యేపనికాకుండా పోతాయి. స్పెక్యులేషన్ పద్ధతులవల్ల దేశం, దేశ వ్యాపారం దెబ్బతినకుండా చూడాలన్నదే ప్రభుత్వం ఆశిస్తున్న ప్రాప్యం అని ఆయన అన్నారు.

ఈ బిల్లునుగూర్చి జరిగిన ఈ చర్చలో శ్రీ భూపేష్ గుప్తా, శ్రీ పి చి పరీక్, శ్రీమతి మంజూరం, మహమ్మద్ ఇస్తాయిల్, దినా ఇటాలియా, డా॥ బాహిబ్ సింగ్ సోఖే ప్రభృతులు పాల్గొన్నారు. మూడో పఠనం ప్రారంభమైన అనంతరం శ్రీ జి కె రెడ్డి, శ్రీ ఎన్ జి రంగా మాట్లాడారు. వ్యాపారంలో స్పెక్యులేషన్ దుష్టమార్గాల్లో పడకుండా చూడడానికి ఈ బిల్లు అవసరమని శ్రీ ఎన్. జి రంగా అన్నారు.

కింగ్‌కోరీ ముందర ప్రదర్శనాలు

14 వ తేదీన జరపడానికి పనివారి సంకల్పం

హైదరాబాదు, డిసెంబరు 8 ఎన్నాళ్లుగానో తాము కోరుతూవున్న జీతంపెంపుదల, కరువుభత్యం, ఇండ్లఅద్దె అలవెన్సులు, ఇత్యాదికోరికలను ఇప్పటికైనా తీర్చామని తెలుపుకొనుటకై 'కింగ్ కోఠీ' పరిచారకులు గానూ, బంగ్రోతులు గానూ, తితిమ్మా చిల్లర మల్లర పనివారుగ నూ పనిచేస్తూవున్న సుమారు 500 మంది పనివారు ఈ నెల 14 వ తేదీనాడు నిజాంనిగాపాపైన 'కింగ్ కోఠీ' భవనంఎదుట ప్రదర్శనలు సాగింప తలపెట్టినట్లు కింగ్ కోఠీ మజ్దూరుసభ కార్యదర్శి గోవిందసింగారు చెప్పారు.

పారిశ్రామిక పెట్టుబడి సంస్థ

ప్రభుత్వ ప్రతిపాదన చర్చకు ప్రజాసభామోదం

న్యూఢిల్లీ, డిశంబరు 8 ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (పరరణ) బిల్లును గూర్చి చర్చించడానికి నేడు ప్రజాసభవారు అంగీకరించారు. ఇక ఈబిల్లులో అంశం అంశం చర్చజరుగుతుంది. తతీర్మానానికి సోషలిస్టు పార్టీసభ్యుడు శ్రీనుదుపాదధ్యాయ ఈ బిల్లును పెలెక్టుకమిటికి పంపవలసిందిగా కోరుతూ ఒక పరరణను తెచ్చారు దాన్ని సభవారు నిరాకరించారు.

ఇంతవరకు తతీర్మానాన్ని గూర్చి జరిగిన చర్చకు సమాధానంఇస్తూ ఆర్థిక శాఖ డిప్యూటీమంత్రి ఈ కార్పొరేషన్ అంతర్జాతీయ బ్యాంకువద్ద ఎంత అప్పు తీసుకుంటున్నదీ ఏవిధంగా తీసుకుంటున్నది వివరించారు. ఈబ్యాంకు వద్ద ఈకార్పొరేషను ప్రస్తుతం 8 మిలియన్‌ల డాలర్లుమాత్రం అప్పు పుచ్చుకోవాలనుకుంటున్నది. ఈ అప్పు మరూడా ఒకసారి తీసుకోరు. అవసరం వచ్చినప్పుడల్లా కొంతకొంతగా తీసుకుంటుంది. మన పారిశ్రామిక వ్యవస్థకు విదేశీ పరిశ్రద్రవ్యం అవసరమైనప్పుడల్లా, ఆ అవసరాలను పురస్కరించుకు తీసుకుంటూ వుంటుంది అని డిప్యూటీ ఆర్థికమంత్రి శ్రీ పి వ్యక్తం చేసారు.

చర్చలో కొంతమంది సభ్యులు అసలు విషయం అర్థంకాక కొంచెం పరుషంగా మాట్లాడినందుకు ఆయన విచారాన్ని వ్యక్తంచేశారు. అప్పులు ఇవ్వడంలో పక్షపాతంగాని, బంధుప్రీతిగాని నోచరిస్తే ప్రభుత్వం తప్పకుండా విచారిస్తుందని, అసలు ఈ కార్పొరేషన్ ప్రభుత్వం అదుపులో వుండి పనిచేసే వ్యవస్థ అని ఆయన ప్రకటించారు.

అందరికీ అప్పులు సమంగా ఇస్తే బాగుంటుందని చర్చలో డా॥ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఒకసూచన చేశారు. ఆసూచనను పాటిస్తే, పని జరగదని, అందువల్ల అట్టి ప్రయత్నానికి ప్రభుత్వము ప్రస్తుతం పూనుకోజాలదని శ్రీ పి నిశ్చయం చేశారు.

నేటి చర్చలో శ్రీ పారంగధరదాస్ (ప్రజాసోషలిస్టు) అహ్మద్ ముయ్యుద్దీన్ (కాంగ్రెస్) ప్రొఫెసర్ హీరేన్ ముఖర్జీ (కమ్యూనిస్టు) శ్రీ బసు రాం నారాయణ్ (ప్రజాసోషలిస్టు) శ్రీ ఎస్ ఎస్ మోరె (షెడ్యూల్డు, వర్గస్తు) శ్రీ బి. దాస్ (కాంగ్రెస్) శ్రీ బి బి. గాంధీ (కాంగ్రెస్) డా॥ జయపూర్వ (పి డి ఎఫ్,) పాల్గొన్నారు. శ్రీ హీరేన్